# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం | 07 డిసెంబరు 2023 | పేజీలు 15




## పోలీసుశాఖలో హెూంగార్డుల
# సేవలు కీలకం

### అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా 61 వ హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవం

మిగతా 4లో

స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో బుధవారం161 వ హెూంగార్డుల ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా... ప్లటూన్ల నుండి గౌరవ వందనం స్వీకరించి పరేడ్ పరిశీలన వాహనంపై డి.ఐ.జి, ఎస్పీలు వెళ్లి పరేడ్ ను పరిశీలించారు.



## రాజ్యాంగాన్ని అందించిన
# మహెూన్నతుడు అంబేద్కర్

### జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:**

అణగారిన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించే విధంగా రాజ్యాంగాన్ని రచించిన మహెూన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకుని జడ్పీ కార్యాలయం ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి బుధవారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిజమ్మ మాట్లాడుతూ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలైనప్పుడే బహుజనులకు రాజ్యాంగంలోని ఫలాలు అందుతాయని తెలిపారు. రాజ్యాంగాన్ని

మిగతా 02





# గ్రామ రెవిన్యూ అధికారిపై దాడి..

### విఆర్ఓ చేతిలోని డాక్యుమెంట్‌ను లాక్కొని తీసికెళ్లిన వైనం.

- నేను చెబితే చెయ్యవా?, నీవు ఎలా విధులు నిర్వహిస్తావో, నీ అంతు చూస్తా.
- కులం పేరుతో దూషించి దౌర్జన్యం చేసిన వైనం
- పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసిన విఆర్ఓ

తనది కాని భూమిని తాను చెప్పినవారి పేరుతో చేయలేదని ఆగ్రహించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి తహసీల్దార్ కార్యాలయంలో అందరూ చూస్తుండగానే గ్రామ రెవిన్యూ అధికారి పైదాడి చేసి కులం పేరుతో దూషించి, విఆర్ఓ చేతిలోని డాక్యుమెంట్ ఫైల్‌ను ఎత్తుకెళ్ళి, నీవు ఎలా విధులు నిర్వహిస్తావో నేను చూస్తాను, కోటి రూపాయలు ఖర్చు అయినా పరవాలేదు నీ అంతు చూస్తానని బెదిరించి ,దాడి చేసి, దౌర్జన్యం చేసిన సంఘటన బుధవారం మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది.

**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్**



బాధితుడు వి.ఆర్ ఓ లోకేష్ తెలిపిన వివరాల మేరకు చెన్నేకొత్తపల్లి 2 గ్రామ రెవిన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాను. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలోని ఛాంబర్‌లో నేను,అలాగే తహసీల్దార్ ఎస్ శహబుద్దిన్, వి ఆర్ ఓ లోకేష్ మరికొంతమంది విఆర్ఓ లు కలిసి, చెన్నేకొత్తపల్లి గ్రామ పొలానికి సంబంధించిన సర్వే నంబర్ 189 లోగల 5 ఎకరాలకు సంబంధించి ధర్మవరం కోర్టులో ఓ.ఎస్ నంబర్ 520 /2023 ఉన్నది. ఈ భూమికి సంబంధించి సంబంధంలేని వ్యక్తి ముటేషన్ చేయాలని ధరఖాస్తు చేసికున్నారు. ఈ ముటేషన్ దరఖాస్తును తిరస్మరించాలని తహశీల్దార్ తనకు తెలియచేశారు. ఇదే సమయంలోనే మండలంలోని చిన్నపల్లి గ్రామానికి చెందిన సింగం కృష్ణారెడ్డి కుమారుడు సింగం సోమశేఖర్ రెడ్డి తహసీల్దార్ ఛాంబర్ లో ఉన్న వీఆర్వో వద్దకు తనకు సంబంధం లేని పై తెలిపిన సర్వే నంబర్ కు ముటేషన్ ను అమిదించాలని కోరారు. ఇందుకు ఈ సర్వే నంబర్ కోర్టులో ఉన్నందున.నేను ముటేషన్ దరఖాస్తును తిరస్కరించమని తహసీల్దార్ తెలియ చేశారని చెప్పాను. ఇందుకు వెంటనే నేను చెబితే చెయ్యవా ? నీకు ఎన్ని గుండెకాయలు ఉన్నాయిరా? అంటూ వి.ఆర్ ఓ చొక్కా పట్టుకొని ఒక్క సారిగా కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడి చేసి, కోటి రూపాయలు ఖర్చు అయినా

మిగతా 02



## భావితరాలకు ఆదర్శప్రాయుడు
# డా.బిఆర్.అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ భావితరాలకు ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ మంజుల, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం గర్వకారణం అన్నారు. బిఆర్.అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని సంపద అయిన రాజ్యాంగం

మిగతా 02



# డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివి

**రాయదుర్గం టౌన్ న్యూస్ :**

భారతదేశ అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొని యాడారు. బుధవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి మహనీయుని చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడారు.. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేని వని తెలిపారు. సమాజంలో అన్ని కులాలు, మతాలు స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించాలని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఆయన అడుగుజాడల్లోనే ప్రతి ఒక్కరు నడవాలని చెప్పారు. అంబేద్కర్ స్ఫూర్తి , ఆలోచన, ఆశయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.

## కుల గణనకు ప్రతి ఒక్కరూ
# సహకరించాలి

### నగర మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:**

కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు . నగర పాలక సంస్థ కార్యాలయంలో కుల గణనపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పలు సంఘాల నేతల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ కుల గణన చేపట్టాలని తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనదని నగర మేయర్ తెలిపారు. కుల గణన చేయడం వల్ల ఏ కులం వారు ఎంతమంది ఉన్నది పూర్తిస్థాయిలో వెల్లడవుతుందన్నారు.92 సంవత్సరాల తర్వాత కుల గణన చేపట్టడం వల్ల అన్ని కులాలకు



సంక్షేమ పథకాలను చేరువచేసే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు 9వ తేదీ నుండి జరగనున్న కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.నలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు .75 సంవత్సరాలు స్వాతంత్ర దేశ చరిత్రలో ఎందరో కుల పెద్దలు కులగలను చేయాలని చేస్తున్న సూచనలనుగతంలో ఎవరూ పరిగణలోకి తీసుకోలేదని తొలిసారిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుల గణనకు అవకాశం కల్పించారన్నారు.కుల గణన కోసం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘాల నేతలు తీసుకువచ్చిన అభిప్రాయాలను సర్వే బృందాలు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.

అదే విధంగా సర్వే బృందాలు ప్రతి ఒక్కరిని, ప్రతి కుటుంబాన్ని కలిసి 100 శాతం కుల గణన నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కుల గణన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి మేయర్ వసీం కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,నేతలు, కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు

మేజర్ న్యూస్ ఎఫెక్ట్

# మూతపడ్డ క్యాంటీన్

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అనధికారికంగా నిర్వహిస్తున్న క్యాంటీన్ ను బుధవారం మూసివేశారు. అయ్యవారి క్యాంటీన్ అనే కథనం మేజర్ న్యూస్ లో ప్రచురించడం ద్వారా స్పందించిన మెడికల్ కళాశాల ఉన్నతాధికారులు దానిని మూసివేశారు. దీనికి సంబంధించి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ టెండర్లను పిలిచి పూర్తిస్థాయిలో నిర్వహణ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ప్రారంభానికి సంబంధించి తమకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. టెండర్లను పిలిచి క్యాంటీన్ నిర్వహిస్తామని తెలిపారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**యాడికి, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ రచయిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం పలువురు నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎంఆర్పిఎస్ నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్యారడైజ్ స్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లయ్య, నరసిం హులు, ఎస్సీ సెల్ కన్వీనర్ పందు శ్రీరాములు, పుల్లయ్య, ఆదితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోరే మొదటి వ్యక్తి జగనన్నే

## - జడ్పిటిసి నీలం భాస్కర్




**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలంపరిధిలోని రోటరిపురం గ్రామ సచివాలయ పరిధిలో జెడ్పీటీసీ నీలం భాస్కర్ ఆధ్వర్యంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన వారికి ఇవ్వడం జరిగింది, గ్రామంలో కూడా సంక్షేమ పథకాలు డిబిటీ మరియు నాన్ డిబిటీ ద్వారా 15,26,26,281 అందిచమన్నారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మన గ్రామంలో అభివృద్ధి పనులు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి ఆలూరు రమణారెడ్డి, జే సి ఎస్ మండల కన్వీనర్ పసలూరు బయప రెడ్డి, వైస్ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, జెసిఎస్ సచివాలయ కన్వీనర్లు నాగభూషణం, ఈశ్వరమ్మ, తిరుపాలు, వైఎస్ఆర్సిపి నాయకులు నాగరాజు, గంగరాజు, కిష్ట, రాము, పాలు గుండప్ప, నల్లపురెడ్డి, వేణుగోపాల్, తలారి నరసింహులు అధికారులు అధికారులు నాయకులు వాలంటీర్లు గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సుయాత్రను జయప్రదం చేయండి

## - శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి పిలుపు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీ ఎస్సీ ఎస్టీ అందరినీ సమానంగా చూడాలని ఉద్దేశంతోనే, బీసీ సాధికార బస్సు యాత్ర గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో తొమ్మిదవ తేదీ పామిడి పట్టణం నుండి బయలుదేరి నందున బుధవారం పామిడి పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ



వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రజల కోసం ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు ఎల్లప్పుడూ ప్రజల కోసం సేవ చేయాలని ఉద్దేశంతోనే అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి ఆ పథకాలు కూడా, ఎక్కడ అవినీతికి తావు లేకుండా పరిపాలన సాగిస్తూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని పని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చూపించడమే గాక ఈ బస్సు యాత్రలో మనము చేసిన పథకాలు గురించి ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగుతున్నందున ప్రతి ఒక్క నియోజకవర్గంలో రాష్ట్ర ప్రజలు బ్రహ్మానందం పడుతున్నందున మన నియోజకవర్గ ప్రజలు కూడా మనమందరం కలిసికట్టుగా ఉండి యాత్రను జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, ప్రజా నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి, కన్వీనర్, జొ,జొ,డే, కూమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవుల నాగేశ్వర్రెడ్డి, మధుసూదన్ రెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి రామకృష్ణారెడ్డి సర్పంచులు రామ్మోహన్ రెడ్డి, నరసింహ చంద్రశేఖర్ రెడ్డి పార్టీ నాయకులు ప్రసాద్, రామకృష్ణారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు డా బిఆర్ అంబేద్కర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాద్యుడు వాసగిరి మణికంఠ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని స్మరించుకుంటూ గుంతకల్లు పట్టణం బెంజ్ కొట్టాల అంబేద్కర్ యువత మరియు జనసైనికులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ భారతీయ సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన ప్రజాస్వామ్య వ్యవస్థలో అట్టడుగున ఉన్న వర్గాలను సైతం చట్టసభల వైపు నడిపించేలా ప్రతి ఒక్కరికి ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చారు.



వర్తమాన సమాజంలోని యువత మన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలని, రాజ్యాంగ రచన కోసం ఆయన ఎంతగా శ్రమించారో తెలుసుకోవాలని, అణగారిన వర్గాల ఉన్నతి కోసం చర్చల్లో తన అభిప్రాయాన్ని ఎంత బలంగా వినిపించేవారు ఈ తరం యువత తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆయన ఆశయాలను అవగాహన చేసుకుంటూ ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో బెంచ్ కొట్టాలు అంబేద్కర్ యువత, జనసైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతుడు అంబేద్కర్

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరూ చదివి గ్రహించుకోవాలన్నారు. ప్రజా సేవకులుగా పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రాజ్యాంగబద్ధంగా పనిచేయడమే కాకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించేలా వ్యవహరించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారిని లలిత భాయి జడ్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ రెవిన్యూ అధికారిపై దాడి..

మొదటి పేజీ తరువాయి

పరవాలేదు నీ అంతు చూస్తాను. నీవు ఎలా విధులు నిర్వహిస్తావో నేను చూస్తానని బెదిరించి నాచేతిలో ఉన్న డాక్యుమెంట్ ను లాక్కొని తీసైకెళ్లారని బాధితుడు వి ఆర్ ఓ లోకేష్ పాత్రికేయుల కు తెలియ చేశారు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐ శ్రీధర్ కు పిర్యాదు చేశానని వి.ఆర్ ఓ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన దళిత కులానికి చెందిన వి ఆర్ ఓ లోకేష్ పై అగ్రకులానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి దాడి చేయడం హేయమైన చర్య అని చెన్నేకొత్తపల్లి లోని అందరివాడు ఉత్సవ సొసైటీ సభ్యులు, సెక్రెటరీ సి వి ప్రసాద్, 2 వ ఉపాధ్యక్షుడు దామాజిపల్లి గంగాధర, ట్రెజరర్ రాచెర్ల రామకృష్ణ ఇ సి సభ్యులు రామాంజినేయులు తో పాటు మరికొంతమంది ప్రజలు తీవ్రంగా ఖండించారు. సి పి ఐ మండల నాయకులు మీసాల నాగరాజు, మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉద్యోగాలు చేయకూడదా? అని ప్రశ్నించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించారు.

## భావితరాలకు ఆదర్శప్రాయుడు

# డా. బిఆర్. అంబేద్కర్

మొదటి పేజీ తరువాయి

వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. ప్రాథమిక హక్కులు, అన్ని అంశాల్లో మార్పులు చేసుకోవాల్సిన అవసరం లేని విధంగా ఎంతో ముందు చూపుతో రాజ్యాంగాన్ని రూపొందించి మనకు అందించడం జరిగిందన్నారు. సమాజంలో సమానత్వం రావాలని ఆయన ఆశించారని, అందుకు అనుగుణంగానే మనందరం అడుగులు వేయాలన్నారు. విభేదాలు లేని సమాజాన్ని రూపొందించేలా ప్రయత్నం చేయడం బావి పౌరుడిగా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించడం సంతోషకరంగా ఉందన్నారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించామన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలన్నారు. బిఆర్.అంబేద్కర్ చూపించిన బాటలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నడుస్తున్నారని, కుల,మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందిస్తున్నారన్నారు. సీఎం జగనన్న అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అందరికీ సమన్యాయం చేస్తూ బడుగు బలహీన వర్గాలందరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూదన్ రావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త ఏ మురళీకృష్ణ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కుల గణన రౌండ్ టేబుల్ సమావేశం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** సామాజిక ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమగ్ర కుల ఆధారిత డేటా సేకరణలో భాగంగా ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గుర్రం రవి ఆధ్వర్యంలోకార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ గుర్రం రవి మాట్లాడుతూ కుల గణన కార్యక్రమం ఈనెల డిసెంబర్ 9వ తేదీ నుంచి 18 వరకు నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్టి కుల సంఘం తరపున నాగభూషణం కుల గణన చేయు సిబ్బంది కుటుంబాలకు తెలివి సర్వే చేయాలని కోరారు.

## ముస్లిం దూదేకులకు గుర్తించండి దూదేకుల బాబయ్య

దూదేకుల కులస్తులను మతం ఇస్లాం గా, కులం దూదేకుల గా నమోదు చేయించాలని మున్సిపల్ కమిషనర్ జి రవి కి, అసిస్టెంట్ సోషియల్ వెల్ఫేర్ ఆఫీసర్ పక్కిరప్ప కి వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దూదేకుల బాబయ్య మరియు దూదేకుల సంఘం సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బాబయ్య మాట్లాడుతూ కుల గణన చేయిస్తున్న మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి తాడిపత్రి దూదేకుల సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న కుల గణన లో దూదేకుల కులస్తులు అధికారులకు మా కులం దూదేకుల,మా మతం ఇస్లాం అని తెలియజేయాలని పట్టణ అధ్యక్షుడు సిలార్ దస్తగిరి, ట్రెజరర్ పెద్ద హాజీ, సభ్యులు ఫక్రుద్దీన్,హుశ్శైన్ తదితరులు తెలిపారు. ఈ సమావేశములో మాస్టర్ ట్రైనర్ సి. పక్కిరయ్య, తాడిపత్రి, కె. రంగమ్మ, టౌన్ ప్లానింగ్ ప్లానింగ్ సూపర్ వైజర్ మహబూబ్ బాష, సీనియర్ అసిస్టెంట్లు డి. దాంద్ బాష, టి.వి. నాగరాజు పట్టణము లోని కుల సంఘాల నుండి కె. ప్రతాప్, డి. వెంకటేష్ రజక సంఘము, యు. పిచ్చి రెడ్డి, ఆర్. ఇంద్ర సేన రెడ్డి, రెడ్డి సంఘము, హెచ్. షాషా వలి, ముస్లిం సంఘము, నాగభూషణం ఎస్.టి సంఘము, టి. వెంకటేశ్వర్లు బి.సి సంఘము, డి. బాబయ్య దూదేకుల సంఘము ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవుడు అందరికీ ఒకటే

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో బుధవారం మాభూని, అనే మహిళ అయ్యప్ప మాల ధరించిన స్వాములకు దేవాలయంలో అన్నదానం చేశారు. అనంతరం మాభూని మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మాల ధరించిన వారికి అన్నదానం చేస్తున్నందున మేము సుఖంగా ఆరోగ్యంగా ఉన్నాము కొంతమంది హిందూ ముస్లిం క్రిస్టియన్ అని పెట్టుకున్నా వారందరూ మనము పెట్టుకున్న సమాజంలోనే మనం



ఏ విధంగా పిలిస్తే ఆ విధంగా భగవంతుడు పిలువబడుతున్నాడు, కానీ ఎవరికైనా భగవంతుడు ఒక్కడేఅనీ, ముస్లిం అల్లా మాలిక్ క్రైస్తవులకు, హిందువులకు అందరూ కలిసే కొలుచుకునే దేవుడే హరిహర పుత్రుడు అయ్యప్ప అందుకోసమే మేము ఎప్పుడు అన్నదానం చేస్తుంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మాల ధరించిన వారు పాల్గొన్నారు.

# హెచ్ఐవి నివారణకు జాగ్రత్తలు అవసరం




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** హెచ్ఐవి సోకకుండా అవసరమైన జాగ్రత్తల పట్ల అవగాహన కలిగి ఉంటే మహమ్మారిని నివారించేందుకు అవకాశం ఉంటుందని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం డి ఆర్ పి రమేష్ యాదవ్ అన్నారు. ఏపీ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆదేశాల మేరకు బుధవారం ఉరవకొండ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్ మహమ్మారి పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డి ఆర్ పి రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని సూచించారు. హెచ్ఐవి నాలుగు మార్గాల ద్వారా సంక్రమిస్తుందని తెలిపారు. సురక్షితం కానీ లైంగిక సంబంధాలు, కలుషిత సూదులు, సిరంజీ ల ద్వారా, కలుషిత రక్త మార్పిడి, హెచ్ఐవి సోకిన తల్లిదండ్రుల నుండి బిడ్డకు సంక్రమిస్తుందని అవగాహన కల్పించారు. హెచ్ఐవి నివారణకు అవసరమైన మార్గదర్శకాలను వివరించారు. సెరికల్చర్ అధ్యాపకులు కె. వి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి మహమ్మారి పట్ల యువత అవగాహన కలిగి ఉండాలని, చెడు సావాసం, సామాజిక మాధ్యమాల వల్ల యువత చెడు మార్గంలో ప్రయాణించి తమ జీవితాన్ని కోల్పోతున్నారని చెప్పారు. ఎన్ ఎస్ ఎస్ లెక్చరర్ ఖాన్ మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ చాలా అవసరమని, అప్పుడే జీవితం సురక్షితంగా ముందుకు సాగుతుందని తెలిపారు. సూపర్వైజర్ పెద్దన్న టీ. బీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్స్ నాగరాజు, నాగేంద్ర, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి దివంగత అంబేద్కర్

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భారత రత్న అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న దివంగత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఉరవకొండ సర్పంచ్ మీనుగలలిత, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజ్, ఉపసర్పంచ్ వన్నప్ప అన్నారు. బుధవారం మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు రాజ్యాంగ నిర్మాత దివంగత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతరత్న అంబేద్కర్ సేవలను కొనియాడారు. అంబేద్కర్ దేశానికి ఒక పెద్ద బహుమతి రూపంలో రాజ్యాంగాన్ని అందజేశారని, ఆయన స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా అట్టడుగు వర్గాల వారికి విద్య, ఉద్యోగ, రాజకీయ ప్రాధాన్యత లో అవకాశం కల్పించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఏసీ ఎర్రి స్వామి, సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కొడికి గోవిందు, వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జున, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, వెంకటేశులు, డి. వన్నూరు సాబ్, పెన్నహొబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్ కుమార్, వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ వడ్ల షేక్షావలి, అంగదాల అంజి, జోగి బీమా, గురికాల ఓబులేసు, ఆటో శీన తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం బెలుగుప్ప స్థానిక టిడిపి కార్యాలయం నందు ఘనంగా నిర్వహించాయి. టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షుడు పెద్ద తిప్పయ్య, జనసేన మండలాధ్యక్షుడు సుధీర్, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్, నరిగన్న తిప్పేస్వామి టిడిపి కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారతరత్న అంబేద్కర్ దేశానికీ చేసిన సేవలు చీరస్మరణం అన్నారు. సమాజంలో అసమానతలు, సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ దారిలో నడవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం ఎంఈఓ హరికృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ కి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఉపాధ్యాయు లు మాట్లాడుతూ అంబేద్కర్ మన దేశానికి చేసిన సేవలను, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గురించి అంబేద్కర్ జీవితం గురించి వివరించి అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత ముందుచూపుతోనే నేడు అన్నివర్గాల ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారంటు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, ఫిజికల్ అసిస్టెంట్ రఫీ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, మండల పాఠశాల విద్యా సమన్వయకర్త చిరంజీవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆయన సేవలు చిరస్మరణీయం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** నవభారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్నో సంస్కరణలు చే రాజ్యాంగం కల్పించే హక్కులు వారి విధులను ప్రజాస్వామ్య పరిరక్షణ పరిపాలన విధానాన్ని చాటిచెప్పిన మహనీయుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి జర్నలిస్ట్ లింగప్రసాద్ ఓబుల రాజు తదితరులు మాట్లాడుతూ నవభారత రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఆశ కిరణంగా ఎన్నో సంస్కరణలు చేసి రాజ్యాంగం కల్పించే హక్కులు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాలకు దశ దిశ చేసి నిర్దేశించిన మహానుభావుడని భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం అని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలు త్యాగనిరుతిని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమం హిందీ నరసప్ప స్మారక ఫౌండేషన్ వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చల్లా కిషోర్ చౌదరి, ఓబుల రాజు, సీనియర్ జర్నలిస్టు లింగప్రసాద్, బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్ నారాయణ, అగ్రికల్చరల్ శీను, చల్లా రాజశేఖర్, చౌదరి రోజ్లి, రాజేష్, దిశా ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలీనా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పప్పుశనగ పంటను పరిశీలించిన ఎంపీపీ, వ్యవసాయాధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవ సాయ అధికారి పృథ్వీ సాగర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి పప్పు శెనగ పంట నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని సూచించారు. తరువాత మండల ఎంపీపీ పెద్దన్న తో కలిసి పప్పుశనగ పంట పొలాలను సందర్శించారు. అలాగే పప్పు శనగ పంటను ఈ క్రాప్ ద్వారా నమోదు చేయడం జరిగింది. పప్పు శనగ పంటలో ముఖ్యంగా పొగాకు లద్దె పురుగు మరియు శనగపచ్చ పురుగును గమనించడం జరిగింది. వీటితోపాటు అక్కడక్కడ ఎండు తెగులు గమనించడం జరిగింది. పొగాకు లద్దె పురుగు మరియు శనగపచ్చ పురుగు నివారణకు ఇమామెట్టిన్ బెంజోయేట్ లీటర్ నీటికి ఒక గ్రాము వేసుకొని పిచికారి చేయాలి లేదా నవల్యూరాన్+ ఇండాక్సి కార్బ్ మందును లీటర్ నీటికి 2 ఎంఎల్ వేసి పిచికారి చేయాలని సూచించారు. ఎండు తెగులు నివారణకై హెక్సా కనోజాల్ 2 ఎమ్ఎల్ లీటరు నీటికి కలిపి భూమి తడిచేలా పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, వ్యవసాయ సిబ్బంది అర్చన, హనుమంత రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

## షేక్షానుపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దేశ ప్రజల జీవన ప్రమాణాలను పెంచి, భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని ఉరవకొండ ఈవో పి ఆర్ డి చంద్ర మౌళి అన్నారు. బుధవారం మండల పరిధిలోని షేక్షాన్నిపల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పల్లి లింగన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా వికసిక్ భారత్ సంకల్పయాత్ర రాష్ట్రవ్యాప్తంగా చేపట్టినట్లు తెలిపారు. అర్హత కలిగిన నిరుపేదల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా హెల్త్ కార్డులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల కోసం ఉజ్వల గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. రైతుల సంక్షేమం కోసం పీఎం కిసాన్ యోజన పథకాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, పార్టీ గ్రామీణ విభాగం అధ్యక్షులు సుంకన్న, పెన్నహొబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్ కుమార్, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసి ఎర్రి స్వామి, సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, వడ్డే ఆంజనేయులు, ఈడిగ బాబు, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఖైదీలకు ఓపెన్ టెన్త్,ఇంటర్ పరీక్షలు రాసే అవకాశం : పరీక్షల విభాగం ఏసి గోవిందు నాయక్



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఓపెన్ లో టెన్త్ ఇంటర్ పూర్తి చేస్తే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరీక్షల విభాగం ఏసి గోవింద నాయక్ సూచించారు. బుధవారం బుక్కరాయసముద్రం మండలంలోని రెడ్డిపల్లి జిల్లా జైలులో రిమాండ్ లో ఉన్న ఖైదీలకు అవగాహన కల్పించారు. గోవింద నాయక్ మాట్లాడుతూ ఎస్ ఎస్ సి పరీక్షలు ఇంటర్మీడియట్, ఏ పీ ఓ ఎస్ ఎస్ ,ఓపెన్ స్కూల్ పరీక్షలకు అవకాశం , వారికి ప్రభుత్వం వారు ఎలాంటి రుసుము లేకుండా అక్కడే పరీక్షలు నిర్వహించే విధంగా మరియు అక్కడే పాఠాలు చెప్పించే అవకాశం కల్పించిందని తెలిపారు. జిల్లా జైలు సూపరింటెంట్ షఫీ ఉర్రహ్మాన్ ఖైదీల అందరిని సమావేశపరచి ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షల విషయంలో పూర్తిగా వివరించారు. సమావేశంలో జిల్లా జైలర్లు, డిప్యూటీ జైలర్లు పాల్గొన్నారు.

# మురడి హైస్కూల్లో జెండర్ క్యాంపెయిన్



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** డి హిరేహల్ మండలం మురడి గ్రామంలో ప్రభుత్వ హై స్కూల్ నందు హెడ్ మాస్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్తిని, విద్యార్థులకు 2006 బాల్య వివాహ నిరోధక చట్టం గురించి దిశానిర్దేశం చేయడం, బాల్య వివాహాలు చేసేవారే కాకుండా వివాహానికి హాజరు అయినా వారిపైన చర్యలు ఉంటాయని, బాధ్యులకు 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయల జరిమానా విధిస్తారని వెలుగు సిసి హనోకు తెలియజేశారు. బాల్యవివాహలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ, ర్యాలీలు చేయించడం, 1098 మరియు 112 ఫోన్ నంబర్ల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ గంగప్ప, విఓఎల్ హై స్కూల్ సిబ్బంది, సిసి విఓఎలు బసవరాజు, వీరేష్, రంగప్ప, మారెక్క పాల్గొన్నారు.

### డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్ని విలువలు బడుల్లో బుధువారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలాలు వేసి ఘననివాళి అర్పించారు. అనంతరం ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు బొమ్మలింగ, రఘువీర, దిలీప్, శ్రీకాంత్ విలువలబడి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుని విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ట్యాంకును ప్రారంభించిన జెసి అస్మిత్ రెడ్డి

### ఏ కష్టం వచ్చినా నేనున్నానని గుర్తించుకోండి



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక కొండ కింద వీధిలో త్రాగునీటి సమస్య ఉందని కాలనీ ప్రజలు గత పది రోజులు క్రితం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం లో తాడిపత్రి టిడిపి ఇన్చార్జ్ జెసి అస్మిత్ రెడ్డిని కోరారు. ఉన్నపలంగా ప్రవేటు బోరు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. ఇందుకు బుధవారం ఉదయం త్రాగునీటి ట్యాంకులు ప్రారంభించారు. అనంతరం ఒక తాగునీరే కాదని ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను అంటూ ఉన్నానని సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చితే వెంటనే పరిష్కారం చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అనంతరం కమలపాడు రోడ్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలను సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎవరు మొహమాటం పడవద్దని రెడ్డి ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చవ్వా గోపాల్ రెడ్డి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు శేఖర్ నాయుడు ఎస్సీ సెల్ కన్వీనర్ లక్ష్మణ్ నీలకంఠ రెడ్డి తోపాటు ఏపీ ఫైబర్ నెట్వర్క్ అలవ కొండ, చందు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలో డబ్బు కోసం పర్సులాక్కున్న హిజ్రాపై కేసు నమోదు.. అరెస్టు

### - కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు

### బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం పట్టణం జయనగర్ కు చెందిన గాయత్రి దురదకుంట గ్రామం నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పని చేస్తోంది. పావగడకు వెళ్లాలని మంగళవారం రాత్రి తన పిల్లలు సహా కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండుకు వెళ్లింది. బస్సులో కూర్చొన్న గాయత్రిని అజయ్ అలియాస్ అంకిత అనే హిజ్రా డబ్బు ఇవ్వమని అడిగింది. ఆమె ఇచ్చేలోగా చేతిలో ఉన్న పర్సును దౌర్జన్యంగా లాక్కుంది. ఈ పెనుగులాటలో గాయత్రి చేతికి రక్త గాయాలు అయ్యాయి. గాయత్రి పర్సులో ఉన్న రూ. 500 లను బలవంతంగా లాక్కెళ్లడమే కాకుండా భయభ్రాంతులకు గురయ్యేలా తనను తిట్టిందని బాధితురాలు ఈరోజు కళ్యాణదుర్గం పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి సదరు హిజ్రాను అరెస్టు చేశామని కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు తెలిపారు. హిజ్రాలైనా, ఇంకెవరైనా చట్ట వ్యతిరేకంగా బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డా.బిఆర్ అంబేద్కర్

### - టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉమామహేశ్వరనాయుడు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : నవభారత లిఖిత రాజ్యాంగ రూపశిల్పి అణగారిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా బడుగు బలహీన వర్గాల ఆశాకిరణంగా అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని భారత రాజ్యాంగ రూపశిల్పిగా ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ మేధాశక్తిని గుర్తించే విధంగా ఆయన చిరస్మరణీయుడగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని ఆ ఆశాజ్యోతి ఆశా కిరణం అంబేద్కర్ అనే మేధస్సు ఉద్భవించకుంటే భారతదేశం అంధకార అజ్ఞానంతో ప్రజాస్వామ్యమే అనేది లేకుండా పోయేదన్నారు విద్య ప్రాథమిక హక్కుగా కల్పించి విద్యాభివృద్ధికి సోపానంగా మలచిన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడయ్యారని అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించడమే ముఖ్యం కాదని ఆఆశాజ్యోతి చూపిన మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించినప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళులు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఉమామహేశ్వర నాయుడు, దొడగట్ట నారాయణ, తలారి సత్తి, మురళి, ఎరుకల హరి, బాబా, గోవిందు, రామంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుశాఖలో హెూంగార్డుల సేవలు కీలకం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న డి.ఐ.జి, ఎస్పీలు హెూంగార్డులనుద్దేశించి ప్రసంగించారు





అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :

డి.ఐ.జి మాట్లాడుతూ హెూంగార్డులు అద్భుతమైన పరేడ్ చేశారు. హెూంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో అంతర్భాగం. పోలీసుశాఖకు హెూంగార్డులు కీలకం. పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా హైవే పెట్రోలింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, సిసిటిఎన్ ఎస్ ... ఇలా చాలా రకాల విధుల్లో హెూంగార్డుల పాత్ర కీలకం. పోలీసుశాఖ మంచి పని తీరుకు మీ తోడ్పాటు ఉండటం అభినందనీయం. పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ద్వారా సేవలు గుర్తించి ముఖ్యమైన పతకాలు అందిస్తున్నారు. రానున్న రోజులు మరింత కష్టపడాలి. ఎన్నికలు రానున్నాయి. సమిష్టిగా శ్రమించాలి. మంచి పేరు తీసుకురావాలి. మచ్చ లేని విధులు కొనసాగించాలి. హెూంగార్డుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. పారదర్శకంగా, నిజాయితీగా క్రమశిక్షణతో పనిచేయాలి. పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా విధులుండాలి.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1962 కంటే ముందు 1946 లోనే హెూంగార్డు వ్యవస్థ ఏర్పడింది. మతపరమైన అల్లర్లు చెలరేగడంతో వాటి కట్టడి కోసం ఆర్మీకు మరియు పోలీసులకు అదనంగా ఫోర్స్ అవసరమని భావించి ఈ వ్యవస్థను స్థాపించారు. సమాజంలోని డాక్టర్లు, లాయర్లు... ఇలా వివిధ రంగాలకు చెందిన వారు స్వచ్ఛంధంగా చేరారు. ఆతర్వాత 1962 చైనా యుద్ధంలో వీరి సేవలు గుర్తించి అప్పటి నుండీ పోలీసుశాఖలో హెూంగార్డులను అంతర్భాగం చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 5.5 లక్షల మంది హెూంగార్డులు సేవలు అందిస్తున్నారు. పోలీసులతో పోల్చితే వీరి సంఖ్య మూడు రెట్లు అధికం. మహరాష్ట్ర, కేరళ రాష్ట్రాలలో సైబర్ నేరాల నియంత్రణలో కూడా వీరిని ఉపయోగిస్తున్నారు. జమ్ము కాశ్మీర్లోని కల్లోలిత ప్రాంతాల లో కూడా పని చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా వీరి సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం ఏర్పడ్డాక జీతాలు పెంచడం ముదావహం. నేరాల నియంత్రణ, దొంగతనాల ఛేదింపు, బందోబస్తు... తదితర విధులలో రాణిస్తున్నారు. జిల్లాలో హెూంగార్డుల సంక్షేమానికి కృషి చేస్తున్నాము. ఇంకా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం. ఆటల పోటీలు, క్రీడల్లో ప్రతిభ కనపరిచిన హెూంగార్డులకు డి.ఐ.జి, ఎస్పీలు మెమొంటోలు అందజేశారు.

ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, డీఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.వి.శివారెడ్డి, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్ఐలు హరికృష్ణ, రాముడు, పలువురు ఎస్సైలు, ఆర్ ఎసైలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డిని ఓడిస్తేనే అంబేద్కర్ రాజ్యాంగానికి విలువ

### మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాష్ట్రంలో జగన్ రెడ్డిని ఓడిస్తేనే అంబేద్కర్ రాజ్యాంగ ధర్మాలను రక్షించుకోగలమని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్ రాజుతో కలిసి పట్టణంలోని మొలకాల్మురు రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత శంఖారావం కార్యక్రమంలో భాగంగా అక్కడి నుండి వినాయక సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన దళిత శంఖారావం సభలో కాలవ ప్రసంగించారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనలో దళితులపై అనేక వరుస దాడుల జరిగాయన్నారు. కరోనా కష్టకాలంలో మాస్కులు పంపిణీ చేయమని కోరిన అనిస్థిసియా డాక్టర్ సుధాకర్ ను అన్యాయంగా వైసిపి ప్రభుత్వం పొట్టనపెట్టుకుందన్నారు. నడిరోడ్డులో సుధాకర్ ను వైసిపి ప్రభుత్వం చిత్ర హింసలకు గురిచేసిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలులో ఉన్న రాష్ట్రంలో ఉన్నామా? రాజారెడ్డి రాజ్యాంగం ఉనికిలో ఉన్న ప్రాంతంలో ఉన్నామో ఆలోచనా చేయాలని దళిత మేధావులకు ఆయన విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన అంబేద్కర్ విదేశీవిద్య ద్వారా దాదాపుగా ఆరు వేల మంది ఉన్నత విద్యను అభ్యసించారన్నారు. జగన్ రెడ్డి అహంకార మదంతోనే అంబేద్కర్ పేరును మార్చాడని కాలవ మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎస్సీల కోసం భూ కొనుగోలు పథకంలో భాగంగా రాయదుర్గం నియోజకవర్గంలో అనేక మంది దళితులకు భూములను కేటాయించామని గుర్తు చేశారు. ఎస్సీలకు రాయితీ వాహనాలు, స్వయం ఉపాధి పథకాలకు వైసిపి మంగళం పాడిందని దుయ్యబట్టారు. దళితుల అభ్యున్నత కోసం వైసిపి ప్రభుత్వం ఏమి చేసిందన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర రాయదుర్గంలో తూతూ మంత్రంగా సాగిందన్నారు. తనను తిట్టడానికే యాత్ర పెట్టారని కాలవ ఆరోపించారు. సామాజిక సాధికార బస్సు యాత్ర కోసం వైసిపి నాయకులు పెద్ద ఎత్తున కర్ణాటక మద్యాన్ని రాయదుర్గంలో ఏరులై పారించారన్నరు. తాను నిరంతరం ప్రజల సమస్యల కోసం , రైతుల బాగుకోసం పోరాడుతున్నానని తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు భరోసా కల్పిస్తూ అండగా ఉంటున్నానని స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రజలు కేసీఆర్ ను ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని కాలవ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ లాలెప్పా, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి హరిజన ఆనంద్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, తాల్లకెర వెంకటేశులు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లీ,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కా సిద్దప్ప , సర్పంచ్ వన్నూరు స్వామి, మల్లేశు,జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వెట్టి అంజి, బిటిపి చిన్ని కృష్ణ, బీటీపి అంజి, ఐ టిడిపి రవి చంద్ర, మంజునాథ, రంగనాథ్,మద్దానప్ప, శివరాజ్, నాగరాజు, కనేకల్లు శివరాజ్ ఆటో మల్లేషు, జే. వెంకటంపల్లి మాల్లేశు, పులకుర్తి నాగరాజు, మాజీ సర్పంచ్ వెంకటేశులు, వజ్రహొన్నూరు వన్నూరుస్వమి, తదితరులు పాల్గొన్నారు.

## డెమో ఈవీఎంలపై అవగాహన పెంచుకోండి



రాయదుర్గం టౌన్ న్యూస్ :త్వరలో ఎన్నికలు రానున్న ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ మీద అవగాహన పెంచుకోవాలని ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ కరుణకుమారి ప్రజలకు తెలిపారు. బుధవారం ఉదయం ఎమ్మార్వో ఆఫీసులో అన్ని రాజకీయ పార్టీ నాయకులు ఎమ్మార్వోలు వీఆర్ఏలు వీఆర్వోలు బిఎల్వోలుతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు అందించారు. ఓటరు జాబితాలో తప్పులు గుర్తించాలని మరణించిన వారు పేర్లు తొలగించాలని చెప్పారు. ఒక్కసారిగా ఓట్లు గుంపు గుర్తుగా ఇవ్వకుండా కొన్నికొన్నిగా క్లైమ్ సంధి ఇవ్వాలని బిఎల్ఎలకు సూచించారు. అనంతరం సాయంత్రం తాసిల్దార్ ఆఫీస్ ఆవరణలో డెమో ఈవీఎం కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలువురు ప్రజలకు యువిఎంని ఎలా వాడాలో వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు ఓబులేషు శ్రీనివాసులు, బ్రహ్మయ్య బాలయ్య ఈశ్వర్ డిప్యూటీ తహదారులు ఈడిటి సుజాత విఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**– అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి, మేజర్‌న్యూస్ :**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని బస్టాండ్ సమీపాన ఉన్న బీఆర్ విగ్రహానికి తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వెనుక బడిన వర్గాల దార్శనీకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఆలోచనతో అణగారిన వర్గాల భవిష్యత్తు ఏ కరంగా ముందుచూపు ఉంటుందో ఆలోచించిన మహా గొప్ప వ్యక్తి అన్నారు. ఈ తరమే కాదు..భావితరాలు కూడా బీఆర్ అంబేద్కర్ ఆలోచనల మేరకు జీవనం పాటించే పరిస్థితులు ఉంటాయని తెలిపారు. యావత్ దేశ ప్రజలంతా గర్వించదగ్గ విషయమని తెలిపారు. కుల, మతాల వ్యత్యాసం, ఆర్థిక అసమానతలు స్వాతంత్ర్యం వచ్చిన కూడా నేటికీ ఉన్నాయని, నేటికీ కూడా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు ఉన్నాయని తెలిపారు. తెదేపా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీల చట్టం తీసుకొస్తామని పేర్కొన్నారు. టిడిపి, నియోజకవర్గ ప్రజల తరపున ఘనంగా నివాళులర్పించడం జరిగిందని, అంబేద్కర్ ఆశయాలు తీసుకొస్తామని, బీఆర్ ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేపై సమావేశం



రాయదుర్గం టౌన్ న్యూస్ : కౌన్సిలర్లకు , పట్టణంలోని వివిధ కులములకు సంబంధించిన సంఘం పెద్దలతో బుధవారం రాయదుర్గం పురపాలక సంఘం నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పొరళ్ళ శిల్ప, మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్స్ లకు మరియు కుల సంఘ పెద్దలకు కులగనాన సర్వే ను సచివాలయ పరిధిలో ఏ విధంగా చేయదురో క్లుప్తంగా వివరించడం జరిగినది. , కుల సంఘ పెద్దలు మరియు కౌన్సిలర్లు ఇచ్చిన పలు సూచనలు తీసుకోవడం జరిగినది. సచివాలయ సిబ్బంది మరియు వార్డ్ వాలంటీర్లు ఈనెల 9వ తారీకు నుండి సచివాలయ పరిధిలో ప్రతి ఇంటికి వచ్చి కులగణన సర్వేను ప్రారంభిస్తారని కావున కౌన్సిలర్ల కుల పెద్దలు రాజకీయ నాయకులు సహకరించ వలసినదిగా తెలపడం జరిగినది ప్రజలు ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా కుల గణన సర్వేకు సహకరించవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కుల సంఘ పెద్దలు, బిసి ఎస్సి ఎస్టి హాస్టల్ల వార్డెన్లు , అధికారులు పాల్గొన్నారు.

## డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : శాఖా గ్రంధాలయం చిలమత్తూరు నందు డా బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా చిలమత్తూర్ గ్రంధాలయం నందు గ్రంధాల అధికారి మల్లికార్జున అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సిహెచ్ఓ జై చంద్ర కుమార్, యూడీసీ నాగరాజు, ల్యాబ్ అసిస్టెంట్ ప్రసాద్, ఎం పి హెచ్ ఓ గోవిందప్ప, మేల్ అసిస్టెంట్ మహేష్, జై కృష్ణ గ్రంధాల అధికారి మల్లికార్జున మరియు గంగాధర్ గ్రంథాలయ పాటకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం

తలుపుల, మేజర్ న్యూస్ :

మండలంలోని వేపమానిపేట ను వికసిత భారత్ కల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించినట్లు ఏడీఏ సత్యనా రాయణ తెలిపారు. రైతులకు అమలు చేస్తున్న పథకాలలో కేంద్ర ప్రభుత్వ వాటా గురించి రైతులకు వివరించడం జరిగిం దన్నారు. పియం కిసాన్ సమ్మాన్ నిధి, పియం ఫసల్ పంటల భీమా పథకం, భుసా ర పరీక్షలు, వ్యవసా యంలో డ్రోన్ వినియో గం, ప్రకృతి వ్యవసా యం గురించి వివరించడమైనది. వర్షాలకు పడిపోయిన వరి పొలా లను సందర్శించి రైతులకు సలహాలు ఇచ్చారు. రైతు భరోసా కేంద్ర సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షాదాబ్, ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.



# నిధులు తెచ్చుకోవడంలో వైకాపా సర్కార్ విఫలం

**– స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన సీఎం జగన్**

**– టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి, మేజర్‌న్యూస్ :**



కేంద్రం నుండి నిధులు తెచ్చుకోవడంలో వైకాపా సర్కార్ పూర్తి స్థాయిలో వైఫల్యం చెందిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు. గ్రామాల అభివృద్ధికే సర్పంచ్‌ల శంఖరావం, సర్పంచ్‌ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం పట్టణలోని తాయి గ్రాండ్‌లో రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ తరపున నిర్వహిస్తున్న సమావేశంలో ఆయన పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కందికుంట మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల క్రితం గత సార్వత్రిక ఎన్నికలలో స్థానిక ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు ఓ అపోహ పెట్టుకొన్నారని, ఒక అవకాశం అంటే అద్భుతాలు సృష్టిస్తారని, జగన్ ప్రభుత్వంలో గ్రామ స్వరాజ్యం సహకారమవుతుందని పెద్ద ఎత్తున నిధులు వస్తాయన్న ఆలోచనలతో ప్రభుత్వ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించారన్నారు. తదు పరి మున్సిపల్, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేయడానికి పోటీ పడ్డారని, 50శాతం ఓట్లు, 151 సీట్లు ఇంతబలమైన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి నిధులు తీసుకొస్తారని ఆశించిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని కాపాడాల్సిన హక్కులు కానీ, నిధులు తీసుకురావడంలో కావచ్చు ప్రయత్నం చేయడం లేదని ఆరోపణలు గుప్పించారు. ఈ విషయం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు బాగా అర్థమైందన్నారు. సర్పంచ్, కౌన్సిలర్లు, గ్రామ వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించలేక ఇబ్బందులుపడుతున్నారన్నారు. కొత్తగా ఎన్నికైన వారు ఆవేదన వ్యక్త చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ అనుచితితో కదిరి మున్సిపాల్టీలో 14,15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నిధులు రోడ్డుకు కేటాయించడంతో వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించలేక పోయారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ. 20లక్షలు కేటాయించామని గొప్పలు చెప్పుకొంటున్నారని, కొందరు కౌన్సిలర్లు రోడ్లు వేస్తున్నారని, ఆ బిల్లులు వస్తాయో లేవో వారికే తెలిదన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సయోధ్యగా ఉంటూ రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అంతే కాదు బటన్ నొక్క డానికి ఇతర అవసరాలకు ఉన్న నిధులను మళ్లిస్తున్నారన్నారు. మహాత్మ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తుంగలో తొక్కిన చరిత్రలో ఏకైక ప్రభుత్వమని విమర్శించారు. సమావేశంలో తెదేపా నాయకులు, పంచాయతీ రాజ్ చాంబర్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే వైద్య సేవలు : డాక్టర్ శ్వేత

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:**



ప్రతి ఒక్కరికి వారి ఇంటి వద్ద నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కుటుంబ వైద్యుడు కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా పరిష్కరిం చుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి శ్వేత కోరారు. మండల పరిధి లోని దొరికిల్లు గ్రామంలో బుధవారం కుటుంబ వైద్యుడు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో ఇంటింటికి వెళ్లి గర్భవతులు, బాలింతలు రక్తపోటు, చెక్కర వ్యాధి గలవారికి,కిశోర బాలికల రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిం దని, అవసరమైన వారికి చికిత్స మందు లు అందించడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నపిల్లలకు ఆరోగ్య పరీక్షలు, బాలింతలు, గర్భవతులకు, చిన్నా రులకు పౌష్టికాహార అవశ్యకతను, రక్తహీ నత గురించి వివరిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ కుమారి, సిహెచ్ఓ భారతి, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు, అంగన్వాడీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ళ మండల కేంద్రంలో భవిత సెంటర్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంకు ఐఈఆర్పీ శిరీష అధ్యక్షత వహించారు. శ్రీధర్ మాట్లాడుతూ దివ్యా%శీ%గుల కు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మరియు రిజర్వేషన్లలను దివ్యా%శీ%గులుసద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యంగులు సాధించిన విజయాలు గురించి సమావేశంలో తెలియజేశారు. దివ్యాగులు తమకు ఉన్నటువంటి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అలాగే ఈరోజు అంబేద్కర్ గారి వర్ధంతి ని పురస్కరించుకుని అంబేద్కర్ గారి పటం కి పూలమాల ను వేసి నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ సాధించినటువంటి విజయాల గురించి జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్డీటి ఏటీఎల్ ఓబులేష్ ప్రకాష్, పాఠశాల నరసింహమూర్తి, నరేష్ , ఆర్డీటి జీఓ చలపతి, దివ్యాగులు వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు. చివరిగా పిల్లలు కు బహుమతులు ఇవ్వడం జరిగింది.

## భార్యను చంపిన భర్త అరెస్ట్

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : కట్టుకున్న భార్యను భర్త కిరాతకంగా కడతేర్చిన సంఘటన జరిగింది. బుధవారం ఆ గ్రామస్తులు, బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లిలో రామకృష్ణ తన భార్య రత్నమ్మ ను (45) భర్త హత్య చేసినట్లు తెలిసింది. మంగళవారం రాత్రి రామకృష్ణ మరో స్త్రీ తో అక్రమ సంబంధం పెట్టుకోగా ఆ విషయం తెలిసి ప్రత్యక్షంగా చూడాలని ఆ స్త్రీ ఇంటికి రత్నమ్మ వెళ్లడం జరిగింది. అక్కడ బాగోతం బయటపడడంతో రామకృష్ణ రత్నమ్మను కొట్టుకుంటూ ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ ఇనప రాడ్డుతో తల మీద బలంగా రత్నమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. అయితే తన మిద్దె మెటుకులపై జారి పడినట్లు చిత్రీకరించడానికి రామకృష్ణ ప్రయత్నించాడు. విషయం తెలిసిన వెంటనే అర్బన్ పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. రామకృష్ణ వృత్తిరీత్యా చిప్స్ అమ్ముకొని జీవించేవాడు. మంగళవారం తెల్లవారుజామున కర్ణాటకలోని బాగేపల్లి కి ఏమీ తెలియనట్లు వెళ్లి చిప్స్ తయారీ కోసం బంగాళదుంపలను తెచ్చేయకని వెళ్ళాడు. ఆ తర్వాత ఇంటికి తిరిగి వచ్చిన రామకృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. తమదైన శైలిలో పోలీసులు వ్యవహరించడంతో తానే హత్య చేసినట్లు రామకృష్ణ ఒప్పుకున్నాడు. మృతురాలికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఇద్దరికీ వివాహం కాగా మరొక అమ్మాయి ఉన్నది. పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించిన తర్వాత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కొండారెడ్డి తెలిపారు. అనంతరం పోలీసులు పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# కుల గణన సర్వేకు అందరి సహకారం అవసరం

**- మునిసిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల తొమ్మిది నుండి 18 వ తేదీ వరకు నిర్వహించబడే కుల గణన సర్వేకు అందరి సహాయ సహకారాలు అవసరమని మున్సిపల్ చైర్పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిల్ హాల్ నందు స్థానిక కౌన్సిలర్లకు, కార్పొరేషన్ డైరెక్టర్లకు, హాస్టల్ అధికారులకు, కాలేజీ ప్రిన్సిపాల్ లకు, కుల సంఘం నాయకులకు, మునిసిపల్ అధికారులకు కుల గణన పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, ఎంఈఓ గోపాల్ నాయక్, మున్సిపల్ ఇంజనీరింగ్ ఈ ఈ సత్యనారాయణ, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవన ప్రయోగాలను మెరుగుపరుచుటకు నవరత్నాలు అనే పేరుతో సంక్షేమ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణములో ఈ కుల గణన సర్వే పది రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటిని సందర్శించి కుల గణన డేటా మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తారని తెలిపారు. ఈ నమోదు యాప్ కు ఎలాంటి డాక్యుమెంట్ ఆధారాలు అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను మరింత మెరుగైన రీతిలో అమలు చేయుటకు ఈ కుల గణన సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

# అయ్యప్ప స్వామి దర్శించుకున్న పరిటాల శ్రీరామ్

**-భక్తులకు నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్న వైనం**



**ధర్మవరం మేజర్ న్యూస్..** పట్టణంలోని చెరువు కట్టవద్ద ఎంతో విశిష్టతగల అయ్యప్పస్వామి భజన మందిరంలో ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పరిటాల శ్రీరామ్ అయ్యప్పస్వామి భజన మందిరంలో గల అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్పస్వామి ఆశీస్సులు పొంది అనంతరం గురుస్వామి విజయకుమార్ స్వామితో కలిసి అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. స్వయంగా అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాధాలు వడ్డించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భజన మందిరంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. పట్టణంలో విజయకుమార్ గురుస్వామి ఆశీస్సులతో ఎంతోమంది అయ్యప్ప స్వామి భక్తులు మాలాధారణ చేసి భక్తిశ్రద్ధలతో 41 రోజులు కఠినమైన నియమ నిబంధనలతో వ్రతం ఆచరించి అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవడం ఎంతో పుణ్యకార్యమన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భజన మందిరం ఆధ్వర్యంలో విజయ్ కుమార్ గురుస్వామి పరిటాలశ్రీరామ్ ని దుశ్యాలువతో ఘనంగా సత్కరించి అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్ల వేలలా ఉంటుందని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, ఫణికుమార్, పురుషోత్తమ గౌడు, భీమనేని ప్రసాద్ నాయుడు, కత్తుల బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర వృత్తినిదారులను ఆదుకోవాలి

**-కుమ్మర శాలివాహన సంఘు కన్వీనర్ పోతలయ్య**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** అనంతపురం టౌన్ లో 24వ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ బీసీల భరోసా బాట మరియు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రము కుమ్మర శాలివాహన సాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులు హాజరైన రాష్ట్ర కన్వీనర్ మదనాపు పోతలయ్య ఈ సమావేశం కుమ్మర్ల శాలివాహనుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి కిష్ట.. మంజునాథ. వెంకటేశు. నారాయణస్వామి. రాజేశ్వరి. సావిత్రి. ఏ నాగలక్ష్మి.వెంకటలక్ష్మి సునీతమ్మ .లక్ష్మీదేవి. నాగలక్ష్మి. కొండమ్మ అనంతపురం జిల్లా. తదితర కుమ్మర శాలివాహనులు హాజరై వైఎస్ఆర్ ప్రభుత్వం కుమ్మర శాలివాహన చేస్తున్న అన్యాయాల గురించి కాలే లేవుఆవేదనను వ్యక్తం చేయడమైనది మన అభివృద్ధి మన పిల్లల అభివృద్ధి ఈ రాష్ట్ర అభివృద్ధి కేవలం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గారితో సాధ్యమని వివరించడం జరిగినది 2024లో అచ్చు తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర కన్వీనర్ మదనాపు పోతలయ్య లో పేర్కొనడం జరిగింది.

# అయ్యప్పలకు అన్నదానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పంచాయతీ ఉప సర్పంచ్ రాజారెడ్డి అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. తన కొడుకు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కార్తీక మాసంలో మాల ధరించిన మండల వ్యాప్తంగా వున్న అయ్యప్ప భక్తులను ప్రత్యేకంగా ఆహ్వానించి తన తోటలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ పూజలో పాల్గొన్న భక్తాదులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. పూజకు విచ్చేసిన అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న శ్రీకాంత్‌రెడ్డిని అయ్యప్ప స్వాములు ఆశీర్వదిస్తు భవిష్యత్తులో ఉన్నత ఆశయాలు సాధించాలని వారు ఈ సందర్భంగా దీవించారు.

# డా.అంబేద్కర్‌కు ఘన నివాళులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పెనుకొండ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నెంబర్ 1 లో విద్యార్థులు వసతి గృహ అధికారి మారుతి మోహన్ మరియు పెనుగొండ దళిత నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరించి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మెనూలోనీ అల్పాహారం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి ఏనుముల రామకృష్ణ మరియు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎంఎన్ మూర్తి, దళిత సంఘం నాయకులు స్థానిక ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నాయకులు టి రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కోనాపురం పెద్దన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నరసింహులు, షా హ్యూమన్ రైట్స్ రాయలసీమ మహిళ అధ్యక్షురాలు శ్రీమతి రాజేశ్వరి, సత్యసాయి జిల్లా ప్రతినిధులు ముత్యాలమ్మ, లక్ష్మి, అమృత యాదవ్, స్థానిక ఆల్ కౌసర్ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్ పాల్గొని విద్యార్థులకు పెన్నులు, అలాగే బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు రవి, బ్రాహ్మణపల్లి లక్ష్మీనారాయణ, రంగేపల్లి అంజినప్ప, నంజుండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి



**రామగిరి మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం రామగిరి మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభివృద్ధి సంక్షేమాలకు కృషి చేశారన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి పౌరుడు నడవాలని వాళ్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ఇక ముందు కూడా కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆవుల ముత్యాలు, క్రాంతి , ముష్టి కోవెల నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# మనభవిష్యత్తు కోసం చంద్రబాబును ఆదరించండి

**-25వ వార్డులో ఇంటింటా ప్రచారం**



**ధర్మవరం మేజర్ న్యూస్...** ఒక్క అవకాశం అంటూ నమ్మించి ఓటు వేయించుకొని జగన్మోహన్ రెడ్డి నిండముంచారని టిడిపి నాయకులు పేర్కొన్నారు పట్టణంలోని 25 వ వార్డు టిడిపి ఇంచార్జ్ ప్రసాద్ నాయుడు ఆదేశాల మేరకు 25వ వార్డుకు చెందిన టిడిపి నాయకులుఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబు నాయుడుని ఆదరించాలని ప్రజలను కోరారు. మీ భవిష్యత్తుకు చంద్రబాబు నాయుడు షూరిటీ అని ఇప్పటికే ఆయన వేసిన మార్గమే ఎందరో ప్రతిఫలాన్ని అందుకుంటున్నారన్నారు. నేడు ఆయన వేసిన బీజం వల్ల ఇతర దేశాల్లో సైతం తలెత్తుకొని బతికే స్థాయి వచ్చిందన్నారు. అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని గెలిపిస్తే ఏడాదికి మూడు నుంచి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం జరుగుతుందని అదేవిధంగా మహిళలందరికీ ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం అవకాశం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. 18 ఏళ్ల నిండిన ఆడబిడ్డ స్త్రీ నిధి 15000, ఎంతమంది చదువుకున్న పిల్లలు ఉన్న అంతమందికి 15000 చొప్పున ఆర్థిక సాయం, ప్రతి రైతుకు ప్రతి ఏడాదికి 20000 చొప్పున అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గడ్డం సూరి,బాషా,అమర్నాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బికె పార్థసారథి ఆధ్వర్యంలో రొద్దం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఈ చిన్నప్పయ్య, జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, పి చంద్రమౌళి, కన్వీనర్ నరహరి, మాజీ సర్పంచ్ నారాయణ, ఎస్ అక్బర్, చంద్రశేఖర్, దాసరి రామంజి ఉగ్రప్ప ఈ ఓబులేసు, నరసింహమూర్తి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోంగార్డుకు ప్రతిభా పురస్కారం



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హోంగార్డు ఈ బాలాజీ కు ఎస్పీ చేతులు మీదుగా ప్రతిభా పురస్కారం అందుకున్నారు. వివిధ కేసులలో చాకచక్యంగా ప్రతిభ కనబరిచినందుకు బుధవారం పుట్టపర్తి లో జరిగిన 61వ హోంగార్డు రైజింగ్ డే సందర్భంగా బాలాజీకు ప్రతిభా పురస్కారం సత్కరించారు.

# భారత రాజ్యాంగకర్తకు ఘన నివాళులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భారతదేశ సమాజానికి భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎందరికో ఆదర్శనీయంగా నిలుస్తోందని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని కళా జ్యోతి సర్కిల్ నందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధర్మవరం పట్టణ నాయకులు సి రెడ్డి భూదప్ప, శివప్రసాద్, నరసింహ వరప్రసాద్, చెన్నయ్య, నితీష్, పవన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూదప్ప మాట్లాడుతూ దేశానికి గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగాన్ని వల్లించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. భారతదేశానికి ఆయన సూచించిన మార్గం ఎందరికో ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాజ్యాంగ కర్తగా దేశానికి మార్గదర్శిగా నిలిచారన్నారు.

## ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలి

### – మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి మేజర్ న్యూస్: కొత్త ఓటర్ల నమోదు, వివాహం జరిగినవి, మృతి చెందినవి తొలగించే విషయంలో ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా ఉండాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 27 న రాష్ట్ర ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేసిందని, ఆ తర్వాత దొంగ ఓట్లు నమోదుకై వైకాపా నాయకులు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఈ విషయంలో ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, అధికారి పార్టీ వారికి తలగ్గోరాదని సూచించారు. డబుల్ ఎంట్రీ అయిన ఓట్లు తొలగించాలని పేర్కొన్నారు. కొందరు అధికారులు ఏకపక్షంగా ఓట్లు మారుస్తున్నారని, తప్పులు సవరించాలని సూచించారు. తెలంగాణ ఎన్నికల ఫలితం తర్వాత ప్రజల మనోభావాలు తెలుస్తున్నాయని, తెలంగాణలో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి అభివృద్ధి కూడా చేశారని అయితే ప్రజలు బిఆర్ఎస్ పార్టీని తిరస్కరించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి, అవకతవకలపై తీర్పు ఇచ్చారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా మార్పు కచ్చితంగా జరుగుతుందన్నారు. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి తక్కువ అని, ఇక్కడ కక్ష సాధింపు చర్యలు ఎక్కువ అయ్యాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నాయని, వచ్చే ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని, సంక్షేమ కార్యక్రమాలు అందరికీ చేరుస్తామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి బచ్చల పుల్లయ్య పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి..

తనకల్లు, మేజర్ న్యూస్ :
మండల పరిధిలోని రత్నే నాయక్ తాండ ఎంపీయుపి స్కూల్లో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన బడుగు బల హీన వర్గాల ఆశా జ్యోతి భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్దంతి ఘనంగా నిర్వహించారు. ముం దుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థు లకు ఆయన బడుగు బలహీన వర్గాలకు చేసినటువంటి సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త రమణమ్మ, విద్యా ర్థులు పాల్గొన్నారు.



## కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

**అగళి మేజర్ న్యూస్:** మండలంలో కులగణన సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తహసిల్దార్ జమానుల ఖాన్ కులగణ న సర్వే సిబ్బందికి ఆదేశించారు. అగళి ఎంపీడీవో కార్యాలయంలో కుల గణన పై బుధవారం వివిధ కుల పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కుల గణన సర్వే చేపట్టడం వల్ల వారి స్థితిగతులు, ఏ కులం వారు ఎంతమంది ఉన్నది పూర్తిస్థాయిలో వెల్లడవుతుందన్నారు. కుల సంఘ పెద్దలకు కుల గణన సర్వేను సచివాలయ పరిధిలో ఏ విధంగా చేస్తారో క్లుప్తంగా వారికి వివరించడం జరిగింది. కులగణన సర్వేను జాగ్రత్తగా ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రసాద్, రాష్ట్ర కుంచిటిగ వ క్కలి గ కార్పొరేషన్ చైర్ పర్సన్ నళిని రంగే గౌడ్, సర్పంచ్ లు లక్ష్మమ్మ, రామకృష్ణప్ప తహసిల్దార్ జమానుల ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**అమడగూరు, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ భీంరావు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని మహమ్మా దాబాద్ గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. మొదటిగా అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి అంజలి ఘటిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్ర మంలో టైలర్ జయ రాం, డాక్టర్ రవికుమార్, తిరుపాలు, లైన్ మ్యాన్ శ్రీనివాసులు, నరసింహులు, రామాంజులు, నాగప్ప, శ్రీనివాసులు, అంజినప్ప, నరసింహులు, రామయ్య, కిష్టప్ప, పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు గుండుమల నివాళులు

మడకశిర మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంని పురష్కరించుకోని బుధవారం టిడిపి నియోజక వర్గ సమన్వయ కర్త గుండు మల తిప్పేస్వామి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా గుండుమల మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. వర్ధంతిని పురష్కరించు కొని జై భీమ్ జోహార్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , జిల్లా తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ , పట్టణ అధ్యక్షుడుమనోహర్ , కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లామైనారిటీ అధ్యక్షుడు భక్తార్ ,ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, క్లస్టర్ నాగరాజు , కౌన్సిలర్ ఉమా శంకర్, వై బి హల్లి సర్పంచ్ రామాంజనేయులు, జిల్లా కురుబ సాధికార సంఘం అధ్యక్షులు గోవిందాప్ప, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామాంజినేయులు, యూనిట్ ఇంఛార్జి తిమ్మరాజు, నియోజకవర్గ



మీడియా కోఆర్డినేటర్ రవికుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్ ,నియోజకవర్గం డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు కృష్ణ మూర్తి ,మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు రమేష్ , నాగేష్ , చెన్నప్ప ,రిటైర్డ్ ఇంజనీర్ మల్లికార్జున , పార్టీ నాయకులు రమేష్ ,శంకర్ , రాజు ,గంగాధర్, గిరి, మారన్న ,నజీర్ ,కృష్ణ నాయక్ ,అంజి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



నల్లమాడ, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నల్ల మా డలో స్థానిక పంచా యతీ కార్యాలయం ఆవరణం ముందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలకు చేసిన సేవలను రాజ్యాంగాన్ని నేటికీ మరువలే మన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకపోయినా పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా ఉండి ఎన్నో వర్గాలకు మేలు చేసిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పేపర్ చంద్ర, అంజినప్ప, ఎస్సీ కాలనీ నాయకులు ఉన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి..

కదిరి, మేజర్ న్యూస్ : బాబా సాహెబ్ అంబేద్కర్ కలలగన్న సామాజిక సాధికారత అనే నినాదంతో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్య మని వైఎస్ఆర్సిపి నాయకులు కొమ్ము విజయ భాస్కర్, సెంథిల్ సాయి తెలిపారు. వారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన రాసినటు వంటి రాజ్యాంగమే నేడు ప్రపంచానికి దిక్సూచిగా మారిం దని, కుల మత అతీ తంగా ఆమహనీ యుడు రాసినటు వంటి రాజ్యాంగ మే నేడు బడుగు బలహీన వర్గాలకుపరితపిస్తూ నేడు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్ర మంలో సివి కృష్ణ మూర్తి, బహువుద్దీన్ ర అన్వర్ భాష, లింగాల లోకేశ్వర్ రెడ్డి, నాగమ ల్లు పాల్గొన్నారు. అలాగే కదిరి ఆర్టీసీ బస్టాండ్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఎస్సీ ఎస్టీ డిపో ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## భారత రాజ్యాంగ, నిర్మాతకు ఘన నివాళులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :
స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్76 వ వర్ధంతి సంద ర్భంగా ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సాధన కమిటీ, ఇతర మేధావులు, సీనియర్ పాత్రికేయులు అంబే ద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బడుగు బలహీన వర్గాల సమస్యలను, గమనించి భారత రాజ్యాంగా న్ని నిర్మాణం చేశారన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ గోవిందు, సీనియర్ పాత్రికేయులు, రొద్దం శ్రీని వాసులు, సీనియర్ నాయకులు జయన్న, ఆరిఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, రమణ తోళ్ల నరసింహులు, ఎర్రదొడ్డప్ప, శ్రీనివాసులు, భావన, ఉత్తపు నాయక్, అంజనప్ప, పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి..

లేపాక్షి మేజర్ న్యూస్:
లేపాక్షి మండలం సిరివరం గ్రామ సచివాలయము నందు అధికారులు, ప్రజా ప్రతినిధులు భారత రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకల ను బుధవారం సాయంత్రం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపతాన్ని పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ ముందుచూపు తోనే దేశ భవిష్యత్తును ఆలోచించి భారత రాజ్యాంగాన్ని రచించారని ఆయన రచనలే నేడు కూడా అమలు చేస్తున్నారని తెలియజేశారు బడుగు బలహీన వర్గాల ఆర్థికంగా సామాజికంగా నైతికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో రాజ్యాం గాన్ని రచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి శివన్న, పంచాయతీ కార్యదర్శి రామాంజ నేయులు, స్థానిక నాయకులు మంజునాథ్, బాలు, జయరాం రెడ్డి ,ప్రభాకర్, మూర్తి,తిప్పన్న, నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, శంకరప్ప పాల్గొన్నారు.



## రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టి వ్యక్తి మృతి

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని రామనపల్లి గ్రామం వద్ద బుధవారం రోడ్డును దాటుతుండగా రోళ్ళ వైపు నుంచి అగళి వైపు వెళుతున్న కారు ఢీకొట్టడంతో ఒక్కలిగ నరసింహన్న కుమారుడు రమేష్ (35)అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై లావణ్య మరియు స్థానికులు తెలిపిన కథనం మేరకు ఇంటి వద్ద ఉన్న సీమ ఆవులకు రహదారికి అటువైపు ఉన్న గడ్డివాము నుంచి గంపలో వేరుశనగ కట్టెను తీసుకొని తిరిగి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా అతివేగంగా వస్తున్న కారు ఢీ కొట్టి తప్పించుకుని వెళ్లిపోయింది. రొద్దం మండలం మేకలపల్లి నుంచి కారులో బంధువుల ఇంటికి కర్ణాటకలోని హోసనకు డ్రైవర్ వంశీ కుమార్ తో కలిసి నలుగురు వెళుతున్నారు. స్థానికుల సమాచారంతో ఎస్ఐ లావణ్య తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. తప్పించుకొని వెళుతున్న కారును అదుపులోకి తీసుకునేందుకు పి. బ్యాడిగెర చెక్ పోస్ట్ లో అప్పటికే వాహనాల తనిఖీల విధుల్లో ఉన్న జమేదార్ సూర్యప్రకాష్, కానిస్టేబుల్ రాజన్నకు సమాచారం అందించి పోలీసులను అప్రమత్తం చేశారు. అప్పటికే కారు తప్పించుకొని మదలూరు కు వెళ్లి క్రాస్ తిప్పుకొని బరగూ రు వైపు



వెళ్ళింది. ప్రమాదానికి గురై ధ్వంసమైన కారు గురించి మదులూరులో విచారించగా అక్కడి సర్పంచ్ బరుగూ రు వైపు తెల్ల కారు వెళ్లినట్లు తెలిపాడు. దీంతో వెంటనే అలర్ట్ అయిన ఎస్ఐ లావణ్య బరగూ రు పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలపగా అక్కడి పోలీసులు గ్రామ ప్రజల సాయంతో రోడ్డును అడ్డగించి కారును పట్టుకున్నారు. అక్కడి నుంచి అగళి పోలీస్ స్టేషన్ కు కారును స్వాధీనం చేసుకుని డ్రైవర్ వంశీ కుమార్,సాయికుమార్, అక్షిత్ కుమార్, తేజలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ఎస్ఐ లావణ్య దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన రమేష్ కు నాలుగవ తరగతి చదువుతున్న రేవతి ఒక్కతే కూతురు కలదు. తల్లి కూడా ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా రేవతి అనాథగా మిగిలింది. దీంతో ఆ చిన్నారి రోదన బోరున విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

# ఓటర్ల ఎన్రోల్మెంట్‌లో తప్పులుండరాదు

**– క్షేత్రస్థాయిలో బిఎల్ఓలదే ప్రముఖ పాత్ర**

**– జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు**




ధర్మవరం మేజర్ న్యూస్: ఓటర్ల నమోదు, మార్పులు, తీసివేతలు, ప్రక్రియ అత్యంత ప్రాధాన్యమైనదని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఈఆర్వోల వరకు ఎటువంటి తప్పిదాలు చేయకూడదని ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అన్నారు. బుధవారం ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలోని సమావేశ మందిరములో ధర్మవరండివిజన్ పరిధిలోని సహా ఎన్నికల అధికారులతో, డివిజన్ స్థాయి అధికారుల తో, సంబంధిత బిఎల్వోలతో పెండింగ్ క్లెయిమ్ పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, కదిరి ఆర్డిఓ రమేష్ రెడ్డి డివిజన్ పరిధిలోని తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బల్క్ గా అందిన దరఖాస్తులపై ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఒక్క ఓటర్ను కూడా తొలగించరాదని స్పష్టం చేశారు. చేర్పులు తొలగింపులు మృతులు సంబంధించి బిఎల్వోలు రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఎక్కువగా దరఖాస్తులు సమర్పించినట్లయితే అందుకు తగిన ఆధారాలు తప్పనిసరిగా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ లో తప్పనిసరిగా ఉండాలని ఆ విధంగా ఆర్వోలు, ఏఈఆర్వోలు చూసుకోవాలని అన్నారు.

బి ఎల్ ఓ లు తప్పనిసరిగా క్లైమ్ ఫారం లను తీసుకువెళ్లాలని ఏవిధంగా వెళ్లేటట్లు చూడాలనిజిల్లా కలెక్టర్ అన్నారు.

ముఖ్యముగా ఫామ్-7 ద్వారా తొలగింపులు చేసేటప్పుడు. తప్పక నోటీస్-13, 14 జారీ చేయాలని డివిజన్ పరిధిలో ప్రత్యేక సమావేశాలు డిసెంబర్ 3,4 వ తేదీలో భాగంగా ఫారం -6 వచ్చిన దరఖాస్తులు579 , ఫారం -7 వచ్చిన దరఖాస్తులు 96, ఫారం-8 వచ్చిన దరఖాస్తులు 313. వచ్చినవి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండిశేషయ్య, తాహసిల్దారులు,ఎన్నికల డిప్యూటీ తాహల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా తయారీలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి : ఆర్డిఓ



**పుట్టపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్ :**
ఓటరు జాబితా తయారీలో బూతు స్థాయి అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆర్డీవో భాగ్యరేఖ సూచించారు. బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులు తో ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పుట్టపర్తి తాసిల్దార్ కరణం నవీన్ కుమార్, మునిసిపల్ కమీషనర్ రామ్ భూపాల్, ఎన్నికల డిప్యూటి తహశీల్దారు కందే నరసింహులు, రహిమాన్ ఆపరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ 1.1.24 తేదీ నాటికి 18 సం/-లు వయసు కలిగిన యువతి యువకులు ఓటరుగా ఆన్ లైన్ నందు గాని బి.యల్.ఓలు దగ్గర గాని ఫారం 6 లో నమోదు చేసుకోవచ్చును, తొలగింపు లకు ఫారము 7, సవరణలకు, ఓటరు బాధలాయింపు నకు పారము,8,లో చేసుకోవచ్చును, అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులు తమ పార్టీ నుండి బూత్ స్థాయి ఏజెంట్ లను నియమించాలని , తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని తహశీ ల్దార్ లకు సూచించారు,

ఈ సమావేశానికి వైయస్ ఆర్ సి పి మండల కన్వీనర్ రంగారెడ్డి, టీడీపీ బేకరీ వెంకట నాయుడు,సామకోటి ఆది నారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్, బిజెపి.యస్. విజయ భాస్కర్ రెడ్డి ,సి.పి.ఐ. పి. ఆంజనేయులు, బి.యస్.పి. రాయుడు పాల్గొన్నారు. ప్రభుత్వ, పైవేటు డిగ్రీ కాలేజీ లలో స్వీప్ ప్రోగ్రామ్ చేయవలెను యంగ్ ఓటర్లును నమొదు చెయవలెను, పిడబ్ల్యుడి ఓటర్లు థర్డ్ జండర్ ఓటర్లను గుర్తించాలని వారిని ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు వున్న యెడల డిశంబర్ 26 వ తేది లొపు తెలియజెయాలి, క్లైమ్లు, అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 5వ తేదిన తుది ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు.

# నకిలీ బంగారం ముఠా అరెస్ట్..

## – రెండు కేజీలు నకిలీ బంగారం, రూ.7.5 లక్షల నగదు స్వాధీనం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని చీకటివానిపల్లి శివారులలో నకిలీ బంగారం విక్రయ మోసం చేస్తున్న ముఠా సంచరిస్తున్న సమాచారం తెలుసు కున్న ఎస్ఐ రాజశేఖర్ తన సిబ్బందితో వెళ్లి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ఒక వ్యక్తి పరారులో ఉన్నారు. వీరి వద్ద నుండి దాదాపుగా రెండు కేజీల నకిలీ బంగారము రూ. 7.5 లక్షల నగదు స్వాధీనం చేసుకొని వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

రెండు వారాల క్రితం ఏలూరు జిల్లా వాసికి నకిలీ బంగారం అమ్మి 13.75 లక్షల రూపా యలు మోసం చేశారని బాధితుడు మంగ ళవారం ఫిర్యాదు మేరకు తనకల్లుపోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు చేశామ న్నారు. పరారీ ఉన్న వ్యక్తి కోసం ముమ్మ రంగా గాలింపు చర్య లు చేపట్టి ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది నారాయ ణస్వామి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే

# ప్రమాదాలు జరగవు

**– డిఎస్పీ శ్రీనివాసులు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తే ప్రమాదాలు జరగవని డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆటో క్యాబ్ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు డిఎస్పీ తో పాటు వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం,టూ టౌన్ సిఐ. అశోక్ కుమార్, ట్రాఫిక్ సిఐ. శ్యామ్ రావు కూడా పాల్గొని పలు సూచనలను తెలియజేశారు. అనంతరం డి.ఎస్.పి మాట్లాడుతూ ప్రతి వాహనంలో ఆర్సీతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, అతి ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ ఉన్నపలంగా వాహనాలను తిప్పడం అలా చేయడం వలన వెనుక వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. వాహనాలను వేగంగా నడిపితే ప్రమాదాలు జరగడంతో పాటు తోటి ప్రయాణికులు కూడా ప్రమాదాలకు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు తొండమల బాబు, కార్యదర్శి ఆదిమూర్తి, ఉపాధ్యక్షుడు రఫీ, నాయకులు అబ్బాస్, అంజి, శేఖర్, నారాయణస్వామి, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఆధ్వర్యంలో ఆల్ట్రా మారథన్ రన్..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్:
ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జనవరి 22, 23 తేదీలలో ఆల్ట్రా మారథాన్ కార్యక్రమం నిర్వహిం చడం జరుగు తుందని, ఆసక్తి కలిగిన వారు స్థానిక ఆర్డిటి కార్యాలయంలో సంప్రదించాలని ఏటిఎల్ సంజీవరెడ్డి తెలిపారు. కుందుర్పి నుండి బత్తలపల్లి వర కు సుమారు 170 కిలో మీటర్ల మేర ఈ కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని, యువతి యువకులు, ఆసక్తి కలిగిన వారు ఈనెల 10వ తేదీలోగా తమ సంప్రదించాలని ఆయన కోరారు.

# భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి

**- ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంపీ సుబ్బారావు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు అందరూ ధర్మవరం కోర్టు నుండి గాంధీనగర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. గాంధీ నగర్ సర్కిల్ నందు మహాత్మా గాంధీ కు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారావు పూలమాలవేసి, న్యాయవాదులు తో కలిసి మహాత్మా గాంధీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకమైన ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. దీని ప్రకారం స్థిరాసి విషయంలో తగాదాలు ఏర్పడితే పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధిలో నుంచి తప్పించి, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లాస్థాయి ట్రిబ్యునల్ కు అప్పగిస్తారన్నారు ఈ ట్రిబ్యునల్ నిర్ణయంపై అప్పిలు అధికారం హైకోర్టుకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలతో సంబంధం లేకుండా,సహజ న్యాయ సూత్రాల ఆధారంగా తీర్పులు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణ పై అవకాశం ఉంటుందని తెలిపారు. వీరిపై రాజకీయ ఒత్తిళ్లు ఉండే అవకాశం ఉంటుందని, సామాన్యుడికి అన్యాయం జరిగే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. స్థిరాస్తి హక్కులు వివాదాలు పరిష్కారం న్యాయవ్యవస్థ పరిధి నుంచి తొలగించి, రాజకీయ కబంధ హస్తాల చేతుల్లోకి తీసుకొనే అవకాశం ఏర్పడుతుందన్నారు. న్యాయ నిపుణులతో సంప్రదించకుండా ప్రజాభిప్రాయం లేకుండా ఏకపక్షంగా రూపొందించిన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ ఉద్యమాన్ని గురువారము నుండి ఇంకా ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

### బత్తలపల్లి సిఐని కలసిన

# ఎరుకల సంఘం నాయకులు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లి సిఐ ఆరోహణరావును రాష్ట్ర ఎరుకుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాల యంలో రాష్ట్ర అధ్యక్షుడు యబ్బిలి శ్రీరాములు , సత్యసాయి జిల్లా ఎరుకుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మీకాంతమ్మ తదితరులు కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం రాష్ట్రంలో ఎరుకల కులస్తులపై జరుగుతున్న దాడులను అరికట్టాల చూడాలని విజ్ఞప్తి చేశారు

# దార్శకుడు డా. బిఆర్ అంబేద్కర్

**- తహశీల్దార్ యుగేశ్వరి దేవి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిత్య నూతన దార్శ నికుడు అని తహసిల్దార్ యుగేశ్వరీ దేవి తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాల యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి తహశీల్దార్‌తో పాటు కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది పూలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా అంబేద్కర్ విస్తరించారని, భారత దేశంలో నూతన చైతన్యాన్ని కలిగించారని, పౌరాణిక భావజాలం నుంచి ప్రజలను బయటకు తెచ్చి శాస్త్రజ్ఞన ప్రజ్వలితులుగా మార్చే ప్రయత్నం చేశారని తెలిపారు. మన సంస్కృతికి ప్రత్యామ్ మాయాలను డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఆధునిక యుగ ప్రవర్తగా దార్శ నికుడిగా అంబేద్కర్ గుర్తింపు పడడం జరిగిందన్నారు.

# 'ఏపీకు జగనే ఎందుకు కావాలి'

**డా. బిఆర్ అంబేద్కర్‌కు నివాళులు**



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెద్దమంతురు పంచాయతీ గ్రామ సచివాలయంలో ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్య క్రమము నిర్వహించడం జరిగింది. అలాగే జగన్ అందించిన సంక్షేమ కార్యక్ర మాలలో లబ్ధిదారులకు అందించిన నగదు బదిలీ చేసిన డిజిటల్ బోర్డ్ ఆవిష్కరణ యం.పి.పి చంద్రశేఖర్ ఆవిష్కరించారు. తరువాత వైస్సార్సీపీ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో ఎంపిపి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి. నారాయణరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రవిశేఖర్ రెడ్డి, స్థా నిక సర్పంచ్ అశ్వత్థమ్మ, రవి, యం.పి.టి.సి వెంకటేసులు, డీలర్ రవి, యం.పి.డిఓ రాబర్ట్ విల్సన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు. పెద్దమంతురు సచివాలయంలో బుధవారం బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా యం.పి.పి చంద్రశేఖర్ అంబెద్కర్ చిత్ర పటానికి పులమాలవేసి కొబ్బరికాయలు కొట్టి ఘనమైన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి మన దేశానికి దిశ దశ ను నిర్దేశించి బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి వారికి సమాజంలో ఒక గౌరవం పెంచిన గొప్ప దార్శనీకుడని కొనియాడడం జరిగింది

# ఆర్టీసీ డిపో మేనేజర్‌కు శుభాకాంక్షలు

**- ఎన్ఎంయు నాయకులు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ మేనేజర్ సత్యనారాయణ ను ఎన్ ఎం యు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎన్ ఎం యు జోనల్ వైస్ ప్రెసిడెంట్ కుమార్, రీజినల్ చైర్మన్ ముత్యాలప్ప, రీజినల్ నాయకులు నాగశేకర్, దుర్గాప్రసాద్, డిపో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, మధుసూదన్, డిపో నాయకులు హనుమాన్, రత్నం, డెలిగేట జేఎస్ రాయుడు, గ్యారేజీ కార్యదర్శులు హరికృష్ణ, డిర్ కుమార్ పుష్పగుచ్చాలు ఇచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించారు. డిపో ఆదాయానికి ఎన్ఎంయు సంఘం ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు.

# కలిసికట్టుగా పని చేయండి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసిన వారు ఎంతో కష్టపడి ప్రజాప్రతినిధులు అయ్యారు కానీ ఈ మధ్యకాలంలో కొంతమంది తెలిసి తెలియక ఎవరో చెప్పుదు మాటలు విని గ్రూపుల్లో జడ్పిటిసి, ఎంపీపీ గ్రామాలలో రాకూడదని చెప్పడం తప్పు ఎందుకంటే గతంలో మునిసిపాలిటీ ఉన్నప్పుడు అప్పుడు రాకూడదు ఇప్పుడు పంచాయతీగా ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎక్కడకైనా సమావేశాల్లో పాల్గొనవచ్చని పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఏది ఏమైనా మనమందరం ఒక కుటుంబ సభ్యులు చిన్నచిన్న పొరపాట్లు ఉంటే సర్దుకుని పోయి కలిసికట్టుగా పార్టీ కోసం పని చేస్తే రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుంది దీన్ని గమనించి ప్రతి ఒక్కరూ గ్రూపు రాజకీయాలు చేయకుండా కలిసికట్టుగా పనిచేయని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ మురలీమోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి, కుమార్, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి దిక్సూచి డా.అంబేద్కర్



**న్యూస్ :** గుంతకల్లు సిపిఐ కార్యాలయం నందు పట్టణ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ దక్షిణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి గోవింద్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్ హాజరయ్యారు. అనంతరం బి గోవింద్ మాట్లాడుతూ దేశానికి దిక్సూచి అయినటువంటి మహానుభావుడు మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొద్దెరగని పేదోడి ఇంట్లో ప్రకాశించిన 'సూర్యుడు' అంటరానోడి నోట 'అక్షరం' దిక్కులేని దేశానికీ "దిశవు" స్వార్ధనికి అర్థం తెలియని 'నిస్వార్థుడవు' డొక్క లెండినోడి కడుపు నింపినోడివి నువ్వు, అలిసి పోయిన జీవితాల కోసం ఆవిరైపోయావు, చీకటి నిండిన జీవితాల్లో వెలుగు నింపిన సూర్యుడులా నువ్వు అస్తమించినా, అక్షరం రూపం లో మా వెంటే ఉన్నావని, మిమ్మల్ని అడుగడుగునా అనుసరిస్తున్నాము, నీ త్యాగం మరువలేనిది, నీ రూపం ప్రజల గుండెల్లో చెరిగిపోనిదన్నారు. నీవిచ్చిన జీవితాన్ని జీవిస్తూ, జీవితాంతం నిన్ను స్మరించుకుంటూ, నీ ఆశయ సాధన కోసం కృషి చేస్తాం అని ప్రమాణం చేస్తూ ఉన్నాం, కానీ మన దేశంలో కేంద్ర ప్రభుత్వాలు వైఖరి మన రాష్ట్రంలో రాజన్న రాజ్యం అమలు జరుగుతుంది, కావున అలాంటి మహనీయుడు యొక్క రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా జరగకుండా లౌకిక పార్టీలన్నీ ఏకమై అంబేద్కర్ యొక్క రాసిన రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు నడుచుకోవాలని ఈ వర్ధంతి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు టి సురేష్, ఎ ఐ టి యు సి మండల అధ్యక్షుడు మల్లయ్య, ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, సిపిఐ నాయకులు నూర్ భాషా, నాగరాజు, మోక్షిత్, వసీం, ట్రాన్స్పోర్ట్ హమాలీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సమగ్రశిక్ష కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భం గా అంబేద్కర్ చిత్రపటానికి ఏపీసీ జె. వరప్రసాద రావు, జీసీడివో మహేశ్వరి, కార్యాలయ సూపరింటిండెంట్ సునీల్‌కుమార్, సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అందించిన సేవలను ఏపీసీ కొనియాడారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన మాలమహానాడు నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకుని నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఆయన విగ్రహానికి మాలమహానాడు, ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దళితరత్నం యం.ఓబిలేసు మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ అంబేద్కర్ 2 సంవత్సరాలు 11 నెలలు 28 రోజులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి అంకితం చేశారని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు, పథకాలు అందుతున్నాయని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి అధ్యక్షులు గద్దం ముత్యాలప్ప, డీలర్ సురేష్, తిమ్మరాజు, శివలింగమూర్తి, మల్లేష్, నగర కమిటి అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు, వెంకటేష్, పెద్దయ్య, పాల్గొన్నారు.

## భూహక్కుల యజమాన్య చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి-జనసేన



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భూ హక్కుల యాజమాన్య చట్టాన్ని రద్దు చేయాలని రాజకీయపార్టీల, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారము నగరంలోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విశ్వనాథ రెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహి సమావేశం లో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర లు మాట్లాడుతూ న్యాయ నిపుణులు మేధావులతో ఏ మాత్రం చర్చలు జరపకుండా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత చట్టాన్ని అమలులోకి తీసుకురావడం తగదన్నారు. ఈ చట్టం వల్ల ప్రజలు తమ ఆస్తి హక్కులను పరిరక్షించుకునేందుకు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలియజేశారు. రాజ్యాంగ సహజ న్యాయ సూత్రానికి విరుద్ధంగా అమలు చేసిన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటానికి జనసేన పార్టీ ముందుంటుందని తెలిపారు.

## ఆర్ఈఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆర్ఈఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్ రామచంద్ర మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపా రు. అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికారము సాధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయల సీమ అధ్యక్షుడు ఎండి నాగభూషణ,రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వలగొండ రామకృష్ణ,జిల్లా గౌరవా ధ్యక్షుడు కోటి మల్లేష్ ,జిల్లా అధ్యక్షుడు పుత్తూరు సుధాకర్ ,జిల్లా ట్రెజరీ భైరవ కుమార్ ,వర్ల శంకర్ ,రాజా రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం - దంపెట్ల శివ..

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత, జనసేన సీనియర్ నాయకులు దంపెట్ల శివ పిలుపునిచ్చారు. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దంపెట్ల శివ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనల నుండి రచించబడిన రాజ్యాంగం వల్లే నేడు భారతదేశం అనేక కులాల సమ్మేళనమై భారత పౌరులందరూ సమాన హక్కులు పొందుతున్నా రన్నారు. వెనుకబడిన వర్గాల వారు అత్యున్నత స్థాయికి చేరుకోగలుగుతున్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. దళిత యువకుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబుని ఇంకా వైసీపీ పార్టీలో కొనసాగిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 27 దళిత పథకాలు రద్దు చేశారు. ఎస్సీల పైనే కౌంటర్ కేసులు నమోదు చేస్తున్నారన్నారు.అంబేద్కర్ విదేశీ విద్య పేరుని మార్చి జగనన్న విదేశీ విద్య అని నామకరణం చేసి దళితులను అవమానించారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో దళితులందరూ ఓటు అనే ఆయుధంతో వైసీపీని గద్దె దింపాలని దంపెట్ల శివ దళితులకు పిలుపునిచ్చారు.



## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



**అమడగూరు, మేజర్ న్యూస్ :**

ప్రకృతి వ్యవసా యం తోనే అధిక దిగుబ డులు పొందవచ్చునని ఎన్ ఎఫ్ఎం అధికారులు తెలిపారు. బుధవారం డపరిధిలో గల మండలం సమా ఖ్య ప్రతినిధులు వివో లీడర్స్, అనిమేటర్స్ మండలం లోని పేరవాండ్లపల్లి గ్రామం లో మొదటగా ఇన్పు ట్‌లు తయారీలో భాగంగా ఘనజీవా మృతం, ద్రావజీ వామృ తం, బీజామృ తం, సీడ్ పెలిటైజేషన్ చేసి చూపించి క్షున్నంగా వివరించడ మైనది. అలాగే అరుణ ఏటియమ్, వెంకటేష్ ఏ గ్రేడ్ మెడల్ ఆంజనేయులు, డాఫ్ ప్రూఫింగ్ మెడల్ శ్రావణ, ఏ టి యమ్, వేరుశనగ మెడల్ ముఖ్యపంటలు బయో డైవర్సిటీ మోడల్ పంటలు వాటి అవశ్య కత ఏ టి యమ్ మెడల్ లో వేసే గడ్డ జాతి పంటలు ఆకు కూరలు ,అలసంద, గోరుచి క్కుడు, మొక్క జొన్న వేసే విధానం కొలతలు బెడ్స్ గురించి క్షున్నంగా వివరించాము.ఈ కార్యక్రమం లో యన్ యఫ్ ఏ దామోదర రెడ్డి, మెంటర్ శశికళ మాస్టర్ ట్రైనర్ రవీంద్రరెడ్డి , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు స్థానిక వివో లీడర్స్ సంఘ లీడర్స్ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం అమలులో సీఎం వైఎస్ జగన్ సఫలీకృతం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగం నిర్మాత , దార్శనికుడు , బుడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా అనంతపు రం జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె . ఓబుళపతి బుధవా రం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఓబులపతి మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మాన వతా వాది, సాంఘిక సంస్కర్త, గొప్ప విద్యావేత్త అని కొనియా డారు. ఇంతటి ఔన్నత్యాలతో అర్ధవంతంగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ముఖ్యమంత్రి వై. యస్.జగన్ మోహన్ రెడ్డి సమర్ధవంతంగా, విజయవంతంగా అమలు పరచి బడుగు బలహీన వర్గాల ఆశయాలు , ఆలోచనలు కు అనుగుణంగా సంస్కరణలు ప్రవేశపెట్టి సఫలీకృతుడయ్యాడని ఓబుళపతి కొనియాడారు.



## అంబేద్కర్‌కు జెడ్పిటిసి నివాళులు



అగళి మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి ఉమేష్ బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బుధవారం నివా ళులు అర్పించారు. డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ ఎంతో ముందు చూపుతో రాజ్యాంగం రూపొందించి మనకు అందించారని తెలిపారు. మనమంతా అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా పనిచేద్దామని జెడ్పిటిసి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,జయన్న, కరియ న్న, భూతరాజు,లింగరాజు దినేష్ బసవరాజు తిమ్మరాయప్ప ఈరనాగప్ప, భూతరాజు, ముద్దరంగ, మూర్తి శివరాజ్ ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు కాంతరాజు నరసప్ప నాగరాజు ప్ప,శివారాజ్, జ య వర్ధన చిగ నాగ, తిప్పేస్వామి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి గ్రామోత్సవమునకు విరాళం



శింగనమల మేజర్ న్యూస్ : మండల కేంద్రం లో అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం కార్యక్ర మానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు బుధ వారం 10వేల రూపాయ లు విరాళం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో మాలాలు ధరించి దీక్ష కాలం పూర్తి చేసుకుని అయ్యప్పని దర్శించుకుని వారందరి కష్టాలు తొలగిపోవాలని వారి కుటుంబ సభ్యులు వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్ మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, కాయల సురేష్ యాదవ్,పోతలయ్య,అయ్యప్ప మాలదా రులు రాజబాబు, గంటా నారాయణస్వామి, కాయల బాలక్రిష్ణ, మహేష్ యాదవ్,కె.గురు, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ప్రజా సంఘాల జెఏసి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం గార్లదిన్నె మండల కేంద్రంలో ఎస్సీ,ఎస్టీ ప్రజా సంఘాల జెఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. . ఈ కార్యక్రమంలో జెఏసీ రాష్ట్ర చైర్మన్ డి.రవిరాజ్, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కదిరప్ప,గార్లదిన్నె జిల్లా ఆదర్శ రైతు జయరాజు, గార్లదిన్నె మండల కాంగ్రెస్ నాయకులు జంబలదిన్నె నాగరాజు, ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర బండారు కుల్లయప్ప, ఎస్సీ,ఎస్టీప్రజా సంఘాల జెఏసీ శింగనమల నియోజక వర్గ ఇంచార్జ్ కొప్పలకొండ వెంకటేష్, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు కొప్పలకొండ పుల్లన్న, డప్పు కళాకా రుల జిల్లా అధ్యక్ష్యుడు, రాష్ట్ర కార్యదర్శి ముకుం దాపురం నాగరాజు, జంబలదిన్నె రామంజి, ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలు నెరవేరేంతవరకు పోరాటం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ రూపశిల్పి,ప్రపంచ తత్వవేత్త, దార్శినికుడు, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని జిల్లాపరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా నాయకులు సామ్రాట్ మాదిగ మాట్లాడుతూ సమాజంలో అనేక రకాలుగా అస్పరుస్యులు ఎదుర్కొంటున్నటువంటి సామజిక అసమానతలను ముందుగానే గుర్తించి దూరదృ ష్టితో భారత రాజ్యాగం లో హక్కులను పొందుపరిచి న మహానుభావుడు డా.బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యం.ఇ.యఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. గంగాధర్, భైరవ,బ్యాంక్ మల్లేసు, అబ్కారి శాఖ తిప్పయ్య, ఓ.పెద్దన్న రాష్ట్ర అధికార ప్రతినిధి, అనంతపురం పార్లమెంట్ సభ్యులు సూరి, జి.జి.హెచ్. కార్మిక సంఘం అధ్యక్షులు రెడ్డప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజి,జిల్లా మహిళా అధ్యక్షులు స్వతంత్ర కుమారి,వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు సొరప్ప,నగర అధ్యక్షులు నాగరాజు, నిషార్ అహమ్మద్ శ్రీవాసులు,రమేష్, నారాయణ స్వామి, దాసరి ఆదినారాయణ పాల్గొన్నారు

## ఎయిడ్స్‌పై అవగాహన



రాయదుర్గం టౌన్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డిఎపి సియు అనంతపురము వారి ఆదేశాల ప్రకారము ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ, ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీ విభాగం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై బుధవారం అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వీరేష్ పాల్గొని మాట్లాడుత విద్యార్థులకు హెచ్ఐవి ఏఐడిఎస్‌పై అవగాహన కల్పించ్చినారు మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్ మాట్లాడుతూ హెచ్ ఐ వి పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఏఆర్‌టి మందులు ఎక్కడ దొరుకుతాయి, హెచ్ఐవి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చునని తెలిపారు. ఐసీటీసీ కౌన్సిలర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ గురించి తెలియజేస్తూ హెచ్.ఐ.వి. కేవలం 4 విధముల మాత్రమే సంక్రమిస్తుందని తెలిపారు. కలుషిత హెచ్ఐవి ఉన్న రక్తం ఒకరి నుండి వేరొకరికి ఇవ్వడం ద్వారా. సురక్షతంకానీ లైంగిక సంబంధాల ద్వారా,. కలుషిత సూదులు సిరంజీల ద్వరా, హెచ్ఐవి ఉన్నా తల్లి దండ్రుల ద్వారా పిల్లలకు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ లెక్చరర్ శ్రీనివాసులు, నాగరాజు ,నరసింహులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎర్రన్న పాల్గొన్నారు మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ సిబ్బంది లోకేష్ నాగమణి ,సుధా, ఇందిరమ్మ ,భారతి ఉషారాణి, సత్యమ్మ ,ఉషా వరలక్ష్మి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పల్లె ఆర్థిక సహాయం



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి గ్రామం బీసీ కాలనీకి చెందిన రత్నమ్మ మృతి చెందడంతో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి, ఆర్థిక సహాయం అందించి అన్ని విధాల అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కూడలి జడ్పిటిసి నీలం భాస్కర్, స్థానిక సర్పంచ్ పార్వతి ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో, నినాదాలతో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కాటమయ్య . బికేస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ. బహుజన అభివృద్ధి



సంక్షేమ సంఘం. రాష్ట్ర అధ్యక్షు లు నాగభూషణం. కే.కే. అగ్రహా రం మాజీ సర్పంచ్ నారాయణ, డీలర్ ఆది, నీలకంఠ, గంగారాజు,చిన్న,రోటరీ పురం నాగ పాల్గొన్నారు.

## భావితరాలకు మార్గదర్శి అంబేద్కర్

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : భావితరాలకు మార్గదర్శిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలిచారని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమం సాధికారిక అధికారి శివ రంగ ప్రసాద్ తెలిపారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా ఆయనతోపాటు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి ప్రగతి బాటలు వేసి నవ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. భారత రాజ్యాంగం రచించి భావితరాలకు మార్గదర్శిగా నిలిచారన్నారు. అంటరానితనం నిర్మూలన అసమానత్వం తొలగించడానికి ఆయన చేసిన కృషి మనవలేనిది అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పలుచోట్ల అంబేద్కర్ కు నివాళులు..**

పట్టణంలోని పలు కార్యాలయాలలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



ఘనంగా నిర్వహించారు. మండల వనరుల కేంద్రంలో ఎం ఈ ఓ ప్రసాద్, వై ఎస్ ఆర్ పి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణారెడ్డి, టిఆర్‌టియు అధ్యక్షుడు రజనీకాంత్ రెడ్డి, బి. వెంకటరత్నం ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో టిడిపి, జనసేన నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ, జనసేన నాయకులు తిరుపతేంద్ర పాల్గొన్నారు.

## వైసిపికి గుణపాఠం తప్పదు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం తలపూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.ఈ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వడ్డే నాగేంద్ర, అధ్యక్షుడు మల్లారెడ్డి ,యూనిట్ ఇన్చార్జి అస్వత్ రెడ్డి బూత్ కన్వీనర్ నారాయణస్వామి, బూత్ కన్వీనర్ భాస్కర్, సీనియర్ నాయకుడు మద్దిగుబ్బ లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా బాలు ,ఉజ్జినప్ప ,కర్రెవల పెద్దన్న, బాలు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిన్న పెద్దన్న ఆధ్వర్యంలో నగరంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానతలు లేని, సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లా అధ్యక్షులు యు రమణ, ఎమ్మార్పీఎస్ నాయకులు సత్యమయ్య, సంజీవులు, రామకృష్ణ, పకీరప్ప, ఎస్సీ ఎస్టీ జేఏసీ రవి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ అధ్యర్యంలో అంబేద్కర్ వర్ధంతి..

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :
ప్రపంచ మేధావి, భారతదేశం గర్వించ దగ్గ మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కదిరిమాదిగ ఉద్యోగ సమై క్యా ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్ మాదిగ మాట్లా డుతూ ఆధునిక భార తదేశ రూపశిల్పి సామాజిక ఆర్థికవేత్త ,రాజ్యాంగ నిర్మాత, మానవతావాది ,ఈ దేశం కోసం తన జాతి కోసం సర్వం ఒడ్డిన త్యాగమూర్తి, శక్తివంతమైన దేశం కోసం తపించిన దార్శ నికుడు,మహా జ్ఞాని, విద్యావేత్త ,ప్రపం చ స్థాయి ఆర్థికవేత్త,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సంద ర్భంగా ఆమహనీ యునికి మనవిచ్చే నివాళి మనం సామా జికంగా, రాజకీయం గా,ఆర్థికంగా ఎదిగి ఆయన కన్న కలలు నెరవేర్చడమే సర్వ సమానత్వంతో కూడిన రాజ్యాధికారాన్ని సాధించుకోవడమే .ఆయన సిద్ధాంతమే మానవతావాద ఆ మానవతావాదంలోనే సమస్తము ఇమిడి ఉన్నాయనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో జాతీయ నాయకులు ఆనంద్, జిల్లా అధ్య క్షులు నాగేంద్రనాథ్, కదిరి డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆది నారాయణ, నాగప్ప, హరిప్రసాద్ టీచర్ రామకృష్ణ, బ్యాంకు రామకృష్ణ, భార్గవ్, త్యాగరాజు, బాలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి



రొళ్ల, మేజర్ న్యూస్ :
గొప్ప ఆర్థికవేత్త, న్యాయ కోవిధుడు, రాజనీతి జ్ఞుడు, భారతరాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డా. బి. ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతిని మండల కేం ద్రం రోళ్లలో తెలుగుదేశంపార్టీ నాయకులు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్సీ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో టీడీపీ టిఎన్టిటీయుసీ రాష్ట్ర కార్యదర్శి బి. యస్. గురుమూర్తి, మండల కన్వీనర్ ఎన్ దాసిరెడ్డి, ప్రధానకార్యదర్శి ఈరన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జి భరత్, తెలుగుయువత అధ్యక్షులు బాలకృష్ణ, ఆర్టియస్ కోర్డినేటర్ రామకృష్ణ,నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మూర్తి, రాజకుమార్, రమేష్, కిరణ్ మంజునాథ్, శ్రీరామిరెడ్డి,పాల్గొన్నారు.

## జెసిబి వాహనానికి జరిమానా

అగళి మేజర్ న్యూస్ మండలంలోని కర్ణాటక కు చెందిన ఒక జెసిబి వాహనానికి సరైన డాక్యుమెంట్లు లేకపోవడంతో బుధవారం పట్టుకొని రూ. 25 వేలు జరిమానా విధించినట్లు మోటారు వెహికల్ ఇన్స్ పె క్టర్ శివశంకర్ తెలిపారు. ఈ క్రమంలో మండలంలో విస్తృతంగా వాహనాలను తనిఖీ నిర్వహించారు. వాహనాలకు డ్రైవింగ్ లైసెన్సులు, పిట్ నెస్ సర్టిఫికెట్లు, పర్మిట్లు వంటివి గడువు ముగిసిన లేకపోయినా సీజ్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అందరూ కచ్చితంగా నిబంధనలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు.

## బడుగుల హక్కుల, ఆశల ఊపిరి అంబేద్కర్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వర్ణ వివక్షత, అంటరా నితనం, సామాజిక అసమాన తలకు గురవుతున్న అణగా రిన వర్గాల హక్కులు, ఆశలకు ఊపిరి పోసి సమానత్వ సాధనకు రాజ్యాంగంలో చట్టాలు రూపొందించి బడుగు వర్గాల ఆశాజ్యోతి గా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిలిచిపో యారని పలు రాజకీ యపక్ష నాయ కులు, ప్రజా సంఘాల నాయ కులు కొనియాడారు. బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి సంద ర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి అన్ని రాజకీయ పక్షాల నాయకులు పూలమా లలు వేసి ఆయన సేవలను కొనియా డారు. అన్ని వర్గాల హక్కుల పరిరక్షణ సమాజంలో అణగా రిన, అంటరాని వర్గా లు అందరితో సమానంగా కలసిమె లసి జీవించడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు, దేశంలో నెలకొని ఉన్న అంట రానితన నిర్మూలనకు, వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా పోరా టాలు చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనలో నేటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. బడుగుల సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషిచేసి బడుగుల ఆశాజ్యోతి గా ఆయన నిలిచిపో యారన్నారు. అంబే ద్కర్ వర్ధంతి సందర్భం గా వైకాపా నాయకులు ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్ర యుడు, వైకాపా నాయకులు ఇందుకూరు నారాయ ణరెడ్డి, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు మనోహర్, రంగనా యకులు, ఉప్పల పాడు ఆది, ఎమ్మా ర్పీఎస్ నాయకులు నరసింహులు, సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, జాతీయ మానవ హక్కుల రాష్ట్ర సంఘ గౌరవ అధ్యక్షు లు వెంగమేషే సిపిఎం నాయకులు ఆటో పెద్దన్న, బండల వెంక టేష్, వేరువేరుగా అంబేద్కర్ కు నివాళు లు అర్పించారు.

అనంతలో...

# "దృశ్యం" సినిమా తరహాలో యువకుడి హత్య..




- ఛేదించిన వన్ టౌన్ పోలీసులు
- 11 మంది అరెస్టు... కారు, 2 మోటార్ సైకిళ్ళు, లాప్ టాప్, 5 మొబైల్ ఫోన్ లు, రూ 35 వేల నగదు, స్వాధీనం
- సుపారీ గ్యాంగుతో కలిసి స్నేహితుడినే కడతేర్చిన వైనం... హత్య చేసిన ఆనవాళ్లు లేకుండా చేయాలని యత్నం
- వన్ టౌన్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్
- యువకుడి మిస్సింగు...ఆపై హత్య ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** మిస్సింగ్ కేసు నమోదు 27-11-2023 తేదీన బెంగళూరుకు వెళ్లిన తన కుమారుడు మహమ్మద్ అలీ ఇంతవరకు తిరిగి ఇంటికి రాలేదని, కన్పించడం లేదంటూ స్థానిక మున్నానగర్ కు చెందిన పాపాసాబ్ ఇబ్రహీం అనంతపురం వన్ టౌన్ పోలీసులకు ఈనెల 1 వ తేదీన ఫిర్యాదు చేశాడు. వెంటనే ఈయన ఫిర్యాదు మేరకు సి.ఐ రెడ్డెప్ప ఆధ్వర్యంలో పోలీసులు క్రైం నంబర్ 385/2023 మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు ప్రారంభించారు.

**నిందితుల అరెస్టు వివరాలు:**

1. షేక్ మహమ్మద్ రఫీ, వయస్సు 33 సం., చంద్రబాబు కొట్టాలు, అనంతపురము 2. షేక్ కరిష్మా, వయస్సు 28 సం. లు, వినాయక నగర్, అనంతపురము 3. షేక గౌసియా, వయస్సు 30 సం లు, చంద్రబాబు కొట్టాలు, అనంతపురము 4. షేక్ సిద్దిక్ అలీ, వయస్సు 34 సం లు, వినాయకనగర్, అనంతపురము 5 గుజ్జల శివ కుమార్ వయస్సు 35 సం తండ్రి నారాయణ స్వామి సంగాల గ్రామం, బతలపల్లి మండలం, శ్రీసత్యసాయి జిల్లా 6 గుజ్జల చంద్ర శేఖర్, వయస్సు 28 సం లు, నార్సింపల్లి గ్రామం, తాడిమర్రి మండలం, శ్రీసత్యసాయి జిల్లా 7 గుజ్జల హరి, వయస్సు 26 సం లు, సంగాల గ్రామం, బతలపల్లి మండలం, శ్రీసత్యసాయి జిల్లా 8 గుజ్జల కృష్ణ, వయస్సు 32 సం., నార్సింపల్లి గ్రామం, తాడిమర్రి మండలం, శ్రీసత్యసాయి జిల్లా 9 మంగళ కేసన్నగారి రాము ఏశివరాం, వయస్సు 32 సం లు తండ్రి యల్లప్ప, తాడిమర్రి మండలం, ప్రస్తుతము పార్థసారధి నగర్, ధర్మవరం పట్టణం, శ్రీసత్యసాయి జిల్లా 10 షాహీనా , వయస్సు 20 సం., రాజీవ్ కాలనీ, అనంతపురం 11 కరణం శ్రీనివాస్ ఫణి, వయస్సు 28 సం., మూడవ రోడ్డు, అనంతపురం ( స్వగ్రామం శెట్టూరు మండలం ములకలేడు)



**స్వాధీనం చేసుకున్నవి:** కారు, 2 మోటార్ సైకిళ్ళు, లాప్ టాప్, 5 మొబైల్ ఫోన్ లు, రూ. 35 వేలు నగదు

**అరెస్టు ఇలా :** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేంకు అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి పర్య వేక్షణలో సి.ఐ వి.రెడ్డెప్ప, ఎస్ ఐ లు సుధాకర్ యాదవ్, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఏఎస్సై నాగేశ్వరరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్ , ఫరూక్ , అశ్వర్థ, కానిస్టేబుళ్లు మహమ్మద్ , ఆసిఫ్ , దాసు, మురళీ, మోహన్ అమీర్ లు బృందంగా ఏర్ప డి పక్కా రాబడిన సమాచారంతో తొలుత ఇందులో ప్రధాన నిందితుడైన మహమ్మద్ రఫీక్ ను స్థానిక వినాయకనగర్లోని సిద్ధిక్ ఫర్నీచర్ దుకాణం వద్ద అరెస్టు చేశారు. ఇతనిని విచారించగా... ధర్మవరం సుఫారీ గ్యాంగుతో కలిసి మహమ్మద్ అలీని చంపి కాల్చేసినట్లు చెప్పాడు. ఈ వివరాలు ఆధారంగా హత్య కేసుగా నమోదు చేశారు. మిగితా నిందితుల్లో షేక్ కరిష్మా, షేక్ గౌసియా, షేక్ సిద్ధిక్ అలీని స్థానిక మిర్చీ యార్డు వద్ద మరియు మిగితా ఐదుగురు నిందితులను బత్తలపల్లిలో అదుపులో తీసుకుని విచారించాక అరెస్టు చేశారు.

**నేపథ్యం :** ప్రస్తుతం అరెస్టయిన నిందితుల్లో షేక్ మహమ్మద్ రఫీ ముఖ్యుడు. ఇతను, హత్యకు గురైన మహమ్మద్ అలీ మంచి స్నేహితులు. ఇద్దరు కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం, పాల్కాన్ ఎక్స్పోర్ట్ ఇంపోర్ట్ ట్రేడింగ్ కంపెనీ... ఇలా రకరకాల వ్యాపారాలు కలిసి చేశారు. ఈ వ్యాపారాలలో ఇద్దరూ రూ. లక్షల్లో నష్టపోయారు. ఇందుకు కారణం నీవంటే నీవేనంటూ ఒకరిపై ఒకరు నెట్టుకోవడంతో స్నేహితుల మధ్య చిన్నగ మనస్పర్థలు మొదలయ్యాయి. వ్యాపారాలలో నష్టపోయిన డబ్బును చెల్లించాలని తరుచూ అడిగేవాడు. దీనికితోడు మహమ్మద్ అలీ తరుచూ మహమ్మద్ రఫీ ఇంటికి వెళ్లడం... కుటుంబ సభ్యులతో ప్రవర్తించే తీరుపై కూడా షేక్ మహమ్మద్ రఫీ కు సరిపోయేదికాదు. ఇతనిని తొలగించుకుంటే వ్యాపారాలలో నష్టపోయిన డబ్బు కట్టే పని ఉండదు. పైగా తన ఇంటికి వచ్చేది ఉండదని భావించి ఎలాగైనా కడతేర్చాలని నిశ్చయించుకున్నాడు.

ఈక్రమంలో తన స్నేహితుడైన మంగళ కేసన్నగారి రాము అలియాస్ శివరాం తో చర్చించి సహాయం కోరాడు. దీనికి అంగీకరించిన శివరాం తనకు బాగా తెలిసిన సుఫారీ గ్యాంగును పంపుతానని రూ. 50 వేలు అడ్వాన్సు కింద తీసుకుని గుజ్జల శివ కుమార్, గుజ్జల చంద్ర శేఖర్, గుజ్జల హరి, గుజ్జల కృష్ణలను 27-11-2023 న అనంతపురంకు పంపాడు. ఈ నలుగురు మరియు మహమ్మద్ రఫీక్ లు కలిసి మహమ్మద్ అలీని తన భావ అయిన షేక్ సిద్ధిక్ అలీకి చెందిన ఫర్నీచర్ గోడౌన్ కు పిలిపించారు. మహమ్మద్ అలీని బాగా కొట్టి తర్వాత చేతులు కాళ్లు కట్టేసి నోరు, ముక్కుకు ప్లాస్టర్ అతికించి ధర్మవరం నుండీ వచ్చిన నలుగురు నిందితులు వెళ్లిపోయారు. ఆతర్వాత అతను చనిపోయాడు. ఇది గుర్తించిన మహమ్మద్ రఫీ తన భావ అయిన షేక్ సిద్ధిక్ అలీకి విషయం తెలియ జేయడం... ఇతని ద్వారా కరిష్మా కూడా హత్యాస్థలానికి చేరుకుంది.

- శవాన్ని కారులో తరలించి... ఆనవాళ్లు లేకుండా చేయడంలో విఫలం చెంది...

దృశ్యం సినిమా తరహాలో హత్య జరిగిన మరియు శవం ఆనవాళ్లు లేకుండా చేయాలని భావించాడు. మహమ్మద్ అలీ శవాన్ని కారులో తీసికెళ్లి కారు సహా శవాన్ని గిద్దలూరు సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో పడేయాలని మహమ్మద్ రఫీక్, కరిష్మాలు కారులో అదే రోజు రాత్రి బయల్దేరారు. అనంతపురం నుండీ తాడిపత్రి, బుగ్గ, జమ్ములమడుగు మీదుగా ప్రొద్దుటూరు వెళ్లగానే శవాన్ని తరలిస్తున్న సదరు కారు అనుకున్న స్థాయిలో పని చేయలేదు. అక్కడి నుండీ తిరిగి అనంతపురం బయల్దేరారు. శింగనమల మండలం శివపురం వద్దకు రాగానే ఆ కారు పని చేయకుండా ఆగిపోయింది. చుట్టు పక్కల వాళ్లు వచ్చి సహాయపడేందుకు కారును లాగారు. అయినా పని చేయలేదు. ఆసందర్భంగా కారు వెనుక సీటులో ఉన్న శవం ఎవరిదని స్థానికులు అడుగగా... తమ సోదరుడే చనిపోయాడని నమ్మించారు. కడకు అంబులెన్స్ తెప్పించి అందులో శవాన్ని ఉంచి అనంతపురంలోని నారాయణపురం ఇందిరమ్మ కాలనీలో మహమ్మద్ రఫీక్ నిర్మిస్తున్న కొత్త ఇంటికి వెళ్లారు. అప్పటికే చాప, దుప్పటి తెప్పించి శవం కనపడకుండా కప్పి ఆ ఇంట్లో ఉంచారు. చుట్టు పక్కల వారిని కూడా నమ్మించారు. తమకు అతి దగ్గర బంధువు చనిపోయాడని... కుష్టు వ్యాధి ఉండటంతో అక్కడికి తీసుకొచ్చామని నమ్మించారు. 28-11-2023 అర్ధరాత్రి దాటాక ఆ శవాన్ని నారాయణపురం సమీపంలోని శ్మశాన వాటికకు తీసికెళ్లి పెట్రోలు పోసి ఆనవాళ్లు లేకుండా కాల్చినట్లు నిందితులు విచారణలో వెల్లడించారు. ఈ హత్యకు సహకరించడం మరియు కారును దాచడంలో షాహీనా, కరణం శ్రీనివాస్ ఫణీల పాత్ర ఉన్నట్లు విచారణలో తేలింది.

**ప్రశంస :** ఎలాంటి ఆధారాలు లేకపోయినా యువకుడి మిస్సింగు కాదు హత్యేనని తేల్చి 11 మందిని అరెస్టు చేసిన వన్ టౌన్ సి.ఐ వి.రెడ్డెప్ప, ఎస్సైలు సుధాకర్ యాదవ్, వెంకటేశ్వర్లు సిబ్బందిని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

- సిఐటియు ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్.

**పుట్టపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిసెంబర్ 8 నుంచి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలు పుట్టినప్పుడు నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అనేక సేవలందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడంలేదనీ. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న వేతనాలు మాత్రం పెరగలేదనీ. అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి అంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దిల్షాద్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పెడబల్లి బాబా, సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ, పట్టణ కార్యదర్శి గంగాధర్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాబునిషా, శ్రీదేవి, కోశాధికారి సి ఎస్ శ్రీదేవి, జిల్లా నాయకులు ఉషారాణి, చంద్రకళ, లావణ్య, బావమ్మ ,నాగమణి, రంగమ్మ, మహదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు మేనేజర్‌ను అరెస్టు చేయాలని ధర్నా

అమడగూరు, మేజర్ న్యూస్ : అమడగూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాం కులో గతంలో పనిచే సిన మేనేజర్ పెంచల్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని రాయ లసీమ కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆర్సీపీ నాయకులు నాగన్న,మున్నా లు మాట్లాడుతూ రెండేళ్ళ క్రితం రుణాల పేరుతో దాదాపు 80 లక్షలు రూపాయలు రైతుల నెత్తిన కుచ్చుటోపి పెట్టి పారిపోయిన బ్యాంకు మేనేజర్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు బ్యాంకు లో అప్పులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు.అయితే మేనేజర్ ను అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో రైతులు, రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచే ద్దామని నల్లచెరువు సర్పంచ్ పంచరత్నమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రములోని సచివా లయం కార్యాలయం యందు సర్పంచ్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరిం చుకుని ఆయన చిత్ర పటానికి పూలమా లలు వేసి ఘనంగా నివళు లర్పించారు. ఆమె మాట్లాడుతూ నిస్వార్ధ సేవలు. గొప్పతనాన్ని వివరిం చారు. కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొ న్నారు.



## ఆడుదాం... ఆంధ్ర క్రీడా పోటీలకు దరఖాస్తు చేసుకోండి

- ఎంపీడీవో శకుంతల

నల్లచెరువు, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈనెల 15 నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడు తుందని ఈ క్రీడా పోటీలను మండలం లోని యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శకుంతల పేర్కొన్నారు. బుధవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై నల్లచెరువులో క్రీడాకారులకు అవగాహన కార్యక్రమం తో పాటు, క్రీడలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు మండలంలో 15 సంవత్సరాలు నిండిన 60 సంవత్స రాలు లోపల గల వారు అర్హులన్నారు. ఈనెల 12వ తేదీ లోగా ఆయా గ్రామ సచివాలయంలో గాని, ఆన్లైన్లో గాని దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారు లకు ప్రైజ్ మనీ ఉంటుందన్నారు. అలాగే ప్రభుత్వమే క్రీడా సామాగ్రి అందజే స్తుందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



# అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన ఆప్ జిల్లా అధ్యక్షుడు

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి

తాడిపత్రి మేజర్ న్యూస్:



భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం తాడిపత్రి పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్, చైర్మన్, కౌన్సిలర్స్, కోఆప్షన్స్ సభ్యులు మరియు భారీ ఎత్తున యువకులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఆయన రచించిన రాజ్యాంగాన్ని మరియు జీవితాన్ని ధారపోసి బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన హక్కులు కాపాడడం కోసం ఎంతో కృషి చేశారని స్మరించుకొని నివాళులర్పించడం జరిగింది.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



హిందూపురం మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణం సూపరు సర్కిల్లో బిజెపి రాష్ట్ర నాయకులు కె వి చలపతి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కె.వి చలపతి మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ ముందుచూపు తోనే దేశ భవిష్యత్తును ఆలోచించి భారత రాజ్యాంగాన్ని రచించారని ఆయన రచనలే నేడు కూడా అమలు చేస్తున్నారని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా,సామాజికంగా,నైతికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జగదీష్,బంగారు చంద్ర,శివన్న, శంకరప్ప కిష్టప్ప,నరేష్, శ్రీనివాసులు,చంద్ర, పార్వతమ్మ, నాగమణి, జయప్ప,రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీసీ సాధికార బస్సుయాత్రకు తరలిరండి

రొళ్ల, మేజర్ న్యూస్ :

మడకశిర పట్టణంలో గురువారం జరిగే బిసి సాధికార బస్సు యాత్రకు అధిక సంఖ్యాకులు తరలిరావాలని జడ్పీటీసీ అనంతరాజు, కన్వీనర్ నరసింహ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ నాగేంద్ర ఓ ప్రకటనలో కోరారు.ఏ ప్రభుత్వము చేయనన్ని పథకాలను, ఏ ప్రభుత్వము ఇవ్వనన్ని పదవులను బీసీలకు జగన్ ప్రభుత్వంలో గుర్తించి ఇచ్చినట్లు తెలిపారు. దింతోనే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సాధికార బస్సు యాత్రలను చేపట్టారని ఈ కార్యక్రమానికి బీసీలు,ఎస్సీ,ఎస్టీలు,అధిక సంఖ్యలో పాల్గొని జగన్మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చాలని నాయకులు, కార్యకర్తలను కోరారు . ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.ఈ బస్సు యాత్రకు రీజినల్ కో ఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఇంచార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లాలోని శాసనసభ్యులు,ప్రముఖ రాష్ట్ర స్థాయి నాయకులు, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నియోజకవర్గం అబ్జర్వర్ పోకుల అశోక్ కుమార్ కూడా హాజరవుతారని తెలిపారు

## జిల్లా గ్రంథాలయంలో అంబేద్కర్ వర్ధంతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భీమ్ రావు అంబేద్కర్ 67 వ వర్ధంతిని బుధవారం జిల్లా గ్రంధాల సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్ పర్సన్ ఎల్ ఎం ఉమా మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశ జోతి గా సమాజం లో అందరు సమాన మని అందరికి ఒకే న్యాయం ఉండాలని రాజ్యాంగం రచించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఎల్ ఎం. మోహన్ రెడ్డి , ఉప గ్రంథాలయ అధికారి వి. సుబ్బరత్నమ్మ,కొమ్మ శివ శంకర్ ప్రసాద్, ఇంతియాజ్ అహమ్మద్,కావేరి, జీ. . బాషా,శ్రీవిజయ,ఉజ్జి నేశ్వరి, విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.



**తాడిపత్రి మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత,తన అసమాన ప్రతిభతో భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన దార్శనికుడు,సమ సమాజ స్వాప్నికుడు, అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ,దళితులు, మహిళలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యునికి కూడా ఓటు హక్కును కల్పించి తద్వారా సామాన్యులు కూడా అధికారంలోకి రావడానికి తద్వారా దేశ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశాలు కల్పించిన మేధావి గొప్ప దార్శనికుడు అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, వాలేంటీర్లు పాల్గొన్నారు.



భారతీయ జనతా పార్టీ తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ రంగనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగినది..

కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవరెడ్డి, మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మందల శివ, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బాల కంభగిరి, బిజెపి పట్టణ ప్రదాన కార్యదర్శి కృష్ణ మోహన్, పట్టణ ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, బిజెపి పట్టణ కోశాధికారి వేణు, పట్టణ కార్యదర్శి గంగయ్య, పట్టణ యువమోర్చ అధ్యక్షులు ఈశ్వర రాజు,యువ మోర్చ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, పట్టణ మైనార్టీ మోర్చ అధ్యక్షుడు రజాక్, %ూు% మోర్చ పట్టణ అధ్యక్షుడు ఆవుల సురేష్, నారాయణ స్వామి, దాసు, రామకృష్ణ, కొండ రాము, కొండా రామంజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం నగరంలోని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిని పరిగణలోకి తీసుకొని ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సువర్ణ పరిపాలన కొనసాగిస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాలకు రాష్ట్రంలో పెద్దపీట వేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ మాల్యవంతం మంజుల, ఏడిసిసిబి చైర్మన్ మానికింద లిఖిత, డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గౌస్ బేగ్, సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస రెడ్డి,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ రిజ్వాన్, జోనల్ ఇంఛార్జిలు బోయ రాజారాం, రిలాక్స్ నాగరాజు, అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకు లు మాల్యవంతం పెన్నోబులేసు,శింగణమల అశోక్, పురుషోత్తం, సాకే శివశంకర్ ,సాకే కుళ్లాయి స్వామి, కార్పొరేటర్ కమల్ భూషణ్, చామలూరు రాజగోపాల్, సిటీ ప్రెసిడెంట్ సోమశేఖర్ రెడ్డి,ధనుంజయ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




## మాదిగల కురుక్షేత్ర మహాసంగ్రామ
## ధర్నాను విజయవంతం చేయండి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :**

ఎస్సి వర్గీకరణ బిల్లు పార్లమెంటు లో చట్టబద్ధతకై ఈనెల 13, 14 తేదీ లలో ఢిల్లీలో జరిగే మాదిగల మహాసంగ్రామ ధర్నాకు అందరూ సిద్ధం కావాలని శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జి ఎన్. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం గోడ ప్రతులను విడుదల. చేశారు . డిసెంబర్ 4వ తేదీ నుండి 22వ తారీకు వరకు జరిగే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వర్గీకరణ సాధించుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ శ్రేణులు సిద్ధపడాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దండువీరయ్య నాయకత్వంలో ఢిల్లీలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెడబల్లి రామాంజనేయులు, పుట్టపర్తి నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, నాగేంద్ర ,రామాంజనేయులు, నరసింహులు, నాగప్ప పాల్గొన్నారు.



## మరణం లేని మహామనిషి అంబేద్కర్

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పుట్టపర్తి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బొల్లి ప్రసాద్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలు కొనియాడారు. ఆయన మరణం లేని మహా మనిషని భారత రాజ్యాంగం రచించి తాడిత పీడిత దళిత వర్గాలకు ముఖ్యంగా మహిళలకు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ సమాజంలో వేగుచుక్కలాగా దారి చూపిస్తున్నాడని తెలిపారు. పేద వర్గాలకు సహాయం అనే పదానికి అర్థం చూపిన మహాదేవుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవార్డు గ్రహీత రిటైర్డ్ టీచర్ బి వెంకటరత్నం ఎంఆర్సిసి సిబ్బంది నాగరాజు రవి సీఆర్పీలు , భవిత స్టాఫ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర పోస్టర్ విడుదల

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఆడుదాం ఆంధ్ర పోస్టర్ను విడుదల చేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామం సచివాలయం లో బుధవారం ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి , ఎంపీపీ రమణారెడ్డి కార్యదర్శి శశికళ మహిళా పోలీసుల ఆధ్వర్యంలో వీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు యువతీ యువకులకు ఇది మంచి అవకాశం అని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పరిధిలోని క్రీడాకారులు ఐదు విభాగాల నందు దరఖాస్తు చేసుకోవచ్చని, తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఎద్దులపల్లి రోడ్డు సమీపాన ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ మన కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం రాబోయే తరాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినందుకే మనమందరం ఈ రోజు ఉద్యోగాల్లోనూ ప్రజాప్రతినిధులుగా ఎవరు ఎక్కడ స్వేచ్ఛగా ఉన్నామంటే గతంలో రాజ్యాంగం రాసిన పుణ్యమేనని వారి సేవలను గుర్తించారు. ఏది ఏమైనా అతి చిన్న వయసులోనే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, చలపతి, ఓబులేష్, సాకే గోవిందు రాజశేఖర్ కొండాపురం సుదీర్, కుమార్, నవీన్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



### భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

# ఆశయాలను ఆచరిస్తాం

### మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎం. రాజు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ దివంగత బి. ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన స్ఫూర్తిగా ముందుకు సాగుదామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక గడియార స్తంభం వద్ద భారతరత్న బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహనీయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ యావత్ భారత దేశంలో అణగారిన వర్గాల నుండి ఉద్భవించిన ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తన కుటుంబాన్ని సైతం వదిలి ప్రజల కోసం నిరంతరం శ్రమించి ప్రపంచ మేధావిగా కీర్తిని పొందినట్లు కొనియాడారు. స్వతంత్ర భారతావనికి భారత రాజ్యాంగాన్ని అందించి సర్వ మానవాళి అభివృద్ధికి మార్గదర్శకమైనట్లు కీర్తించారు. ఆ మహనీయుని స్ఫూర్తితోనే అన్ని వర్గాల వారు అభివృద్ధి దిశగా పయనిస్తున్నారని తెలిపారు. భారతరత్న అంబేద్కర్ మన నుండి 1956 డిసెంబర్ 6 న స్వర్గస్తులైనారని, ఆయన ఆత్మకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. అదేవిధంగా దళిత గిరిజన హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్ ఆధ్వర్యంలో భారతరత్న అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎం రామాంజనేయులు, తాలూకా అధ్యక్షులు ఎం చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి సురేష్, ప్రతినిధులు రాయంపల్లి వెంకటేశు లు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో గౌరవం దక్కేలా జనసేన కృషిచేస్తుంది

### - జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంత

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య విభిన్న ప్రతిభావంతుల మండల సమైక్య వారు గుంతకల్లు పట్టణం స్థానిక ఆర్డిటి ఆఫీసులో నిర్వహించిన "అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం" నకు ముఖ్యఅతిథిగా గుంతకల్లు నియోజకవర్గం జనసేన సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంత హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంత మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో గౌరవం దక్కేలా మరియు వారి సమస్యలను జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి జనసేన పార్టీ అండగా ఉండేలా కృషి చేస్తుందని భరోసాని ఇచ్చారు. విభిన్న ప్రతిభావంతులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని. మీకు సంబంధించిన వైకల్య ధ్రువీకరణ పత్రాలు వెంటనే అందేలా మరియు మీ సామాజిక భద్రతా పెన్షన్ పెంచే విధంగా ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విభిన్న ప్రతిభావంతులు, శ్రీ చైతన్య విభిన్న ప్రతిభావంతుల మండల సమైక్య నాయకులు, ఆర్డిటి సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

### గ్రామంలో ప్రజల సేవలకు దూరంగా

# సచివాలయ అధికారులు

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పామిడి గ్రామంలో ఎస్బిఐ బ్యాంక్ దగ్గర సిపిఐ మండల పార్టీ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ వీరభద్ర స్వామి, సిపిఐ నాయకులు రహీం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి అన్ని సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందలి అని చెప్పే వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చి సచివాలయ వ్యవస్థ తీసుకొని రావడం జరిగింది. కానీ పామిడి గ్రామంలో అనేక ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, నవరత్నాలు ఇతర సౌకర్యాలు ప్రజలకు అందడం లేదన్నారు. కారణం పామిడి గ్రామం మున్సిపాలిటీనా, లేక పంచాయితీనా అనేది తేట తెల్లం కావడం లేదు. ఒక పక్కన నగర పంచాయితీ బోర్డు దర్శనమిస్తుంది కానీ 2018 వరకు మున్సిపాలిటీగా వార్డు కౌన్సిలర్లు, చైర్మన్, కమిషనర్, అధికారులు ఉండేవారు. 2018 అనంతరం ఒక్క ప్రజా ప్రతినిధి అంటే కౌన్సిలర్ గాని వార్డ్ మెంబర్ కానీ సర్పంచ్ గాని చైర్మన్ గాని లేరు. పింఛను ఇతర సమస్యలపై ప్రజలు కొన్ని సచివాలయాలకు పోతే అక్కడ వార్డు వాలంటీర్ కూడా ఉండడం లేదు. సచివాలయాలు చుట్టూ పామిడి ప్రజలందరూ తిరుగుతున్నారే తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదు. మరోపక్క ప్రజాప్రతినిధికి చెబుదామంటే ప్రజా ప్రతినిధి లేదు, మరోపక్క పామిడిలో రోడ్లను, అనధికారికంగా మిద్దెలను నిర్మించుకుంటున్నారు. రెండు సంవత్సరాలుగా ప్లానింగ్ అధికారులు అటువైపు చూడటం లేదు. అదే విధంగా సంవత్సరాలుగా ఇంటి పన్ను, నీటి పన్ను, వ్యాపారపు రుసుము ఇవేవీ వసూలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా అధికారులు ఉన్నారు. మురికి కాలువలు ఎక్కడికక్కడే పేర్కొనపోయాయి చెత్తాచెదారము ప్రధాన రహదారుల్లో దర్శనమిస్తున్నాయి. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే గారే చొరవ తీసుకొని సంపూర్ణంగా సచివాలయ, వాలంటరీ వ్యవస్థలు పనిచేసే విధంగా చూడాలని అదేవిధంగా రైతు భరోసా కేంద్రాలు పేరుకు మాత్రమే విగ్రహాల ఉన్నాయి వాటి పని తీరు శూన్యం ఇలాంటి సమస్యలను వెంటనే పట్టించుకోవాలని, అంతేకాకుండా పామిడిలో యదేచ్ఛగా ప్రైవేట్ ఇంజనీర్లతో ప్లాట్లు వేసి వ్యాపారాలు చేసుకుంటున్నారు. వాటికి పరిమిషన్ ఉందా, లేదా అడిగే అధికారే కరువయ్యాడు. మరి భవిష్యత్ తరాల వారికి పట్టణంలో ఉండడానికి సౌకర్యంగా ఉండేటట్టుగా చూడాల్సిన బాధ్యత ఇప్పటి సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధుల కి ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోతే త్వరలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పామిడి లో నేలగొన్న సమస్యలపై కలిసి వచ్చే రాజకీయ పార్టీల్ని ,కుల సంఘాల్ని కలుపుకొని రౌండ్ టేబుల్ సమావేశం వేసుకొని భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని ఈ సందర్భంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అస్లాం భాష, ఉమర్ భాష, చౌడప్ప, రజాక్ పాల్గొనడం జరిగింది.





# కుందుర్పిలో జగనన్నకు చెబుదాం

### హాజరైన జిల్లా స్థాయి అధికారులు

### వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతో 177మంది రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కట్

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక రైతు భరోసా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆరో గాయత్రీ దేవి, ప్రత్యేక అదనపు కలెక్టర్ వరప్రసాద్ డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డిఎల్డిఓ శివశంకర్లు హాజరయ్యారు. స్థానిక తహశీల్దార్ విజయకుమారి, ఎంపీడీవో లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకల కార్యక్రమంలో జడ్పిటిసి రాధాస్వామి, ఎంపీపీ కమల నాగరాజు, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తితో కలసి రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అధికారులు పూలమాలు వేసినివాళులు అర్పించారు. అనంతరం ప్రారంభమైన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలతో కూడిన వినతి పత్రాలతో వచ్చిన ప్రజలు 209ఫిర్యాదులు అందించారు. మండల కేంద్రమైన కుందుర్పిలో జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని అదనపు నీటి ట్యాంకులను నిర్మిచాలని, కుందుర్పి ప్రధాన వీధుల్లో మురికి కాలువలు ఏర్పాటు కోసం గతంలో మంజూరు అయిన కోట్లాది రూపాయలను విడుదల చేయాలని, జనాభా ప్రాతిపదికన విస్తరించిన కుందుర్పి గ్రామ శివారులో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వెలుగును అందించాలని గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి అధికారులకు వినతిపత్రం అందించారు. మండల పరిధిలోని జంబు గుపల పంచాయతీలో ఇన్పుట్ సబ్సిడీ కోసం 409 మంది రైతుల జాబితా సిద్ధం చేసిన అధికారులు అందులో





177మంది రైతుల వివరాలు నమోదు చేయని అధికారుల నిర్లక్ష్యం కారణంగా వారందరికీ ఇన్పుట్ సబ్సిడీ అవకాశం లేదని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని డెటాలేని రైతులందరికీ ఇన్పుట్ సబ్సిడీ అందించాలని సచివాలయం మండల్ కన్వీనర్ రాము, సర్పంచ్ గంగాధర్లు జిల్లా అధికారులకు విన్నవించారు. ఎర్రగుంట గ్రామానికి చెందిన రైతు రంగప్ప తనపొలంలో డ్రిప్పు పరికరాల కోసం టెక్సమో డ్రిప్ వారికి ఆగస్టు 20న 36 వేల రూపాయలు డిడి తీశానని సంబంధిత అధికారులు సరైన సమాధానం అందించకపోగా గత కొన్ని రోజుల నుండి తన ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. కుందుర్పి కి చెందిన 65 సంవత్సరాల కురాకుల వన్నూరప్పకు వికలాంగత్వ ధ్రువీకరణ పత్రము ఉన్న, వికలాంగ పెన్షన్ గాని, వృద్ధాప్య పెన్షన్ గాని, అధికారులు అందించడం లేదని ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోనే జ్యోతిబా గురుకులపాఠశాల సంత భవనం నిర్మించాలని పలువురు విన్నవించడంతో అతిత్వరలో ఏనుములదొడ్డిలో భవననిర్మాణాల పనులు ప్రారంభమవుతున్నట్లు అధికారులు తెలిపారు. నిత్యం అనేక సమస్యలతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలకోసం సులభ కాంప్లెక్స్ లేకపోవటంతో పలువురు దాతలు ముందుకు వచ్చి సులభకాంప్లెక్స్ నిర్మాణానికి సహాయాన్ని అందిస్తామంటున్న, అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం ఏమిటాని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజు, జిలావ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు మండలంలోని అన్నిశాఖల అధికారులు, మండలప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదల తొలగింపు

**బుక్కపట్నం మేజర్ న్యూస్:** బుక్కపట్నం మండల కేంద్రం బుక్కపట్నం నుంచి కొత్తచెరువు వెళ్లే కట్టమీద బుధవారం నాడు ముళ్ళ పొదలను ఇబ్బందికరంగా మారడంతో విషయం తెలుసుకున్న సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సేవా దృక్పథంతో. రోడ్డుకు అడ్డంగా ఉన్న కంప చెట్ల వల్ల పాదచారులు,వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,ప్రమాదాలు కూడా ఎక్కువ జరుగుతున్నాయని స్పందించి బుక్కపట్నం కట్టమీద రోడ్డుకు ఇరువైపుల ముళ్ళ పొదలు తొలగించే కార్యక్రమం జెసిపి సహాయంతో రోడ్డుకి ఇరువైపులా ముళ్ళపదలను తొలగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలు,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు యశోద నాయుడు,మాజీ డీలర్ గొర్ల కృష్ణ,తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు లావణ్య గౌడ్,మైనార్టీ నాయకులు సయ్యద్ భాష,సాదక్ వలి,తెలుగుదేశం పార్టీ నాయకులు బండి నాగరాజు,తెలుగు యువ నాయకులు బండి మంజు,నియోజకవర్గ తెలుగు ఉపాధ్యక్షులు బుల్లె సుధీర్,వారాధి నాగభూషణ,కమ్మర నాగభూషణ,కురుబ నాగభూషణ,పుట్ల మోహన,జంపాల రాజు,మధు,బుచ్చయ్య గారి పల్లి యువ నాయకులు విజయ్,నాగరాజు,ఆచారి పాల్గొన్నారు.





# సత్తెమ్మ దేవాలయం అభివృద్ధికి విరాళం

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని సిరివరం ఎస్సీ కాలనీలో వెలసిన సత్తెమ్మ దేవాలయం అభివృద్ధికి మైదుగోళం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు మంజునాథ్ రూ 40000 విరాళమును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. బుధవారం సాయంత్రం ఆయనకు విచ్చేసి అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తిప్పన్నా ,కొండ, లక్ష్మీనారాయణ సాయి కృష్ణ ,మూర్తి తదితరులు విరాళం అందించిన దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.